ఇందిరమ్మ కాలనీలో
ఇళ్ల స్థలాలు కబ్జా జరగలేదంటూ ఎమ్మెల్యే శంబంగి చెప్పడం హాస్యాస్పదం

సిపిఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ

విశాలాంధ్ర-బొబ్బిలి : పట్టణం ఇందిరమ్మ కాలనీలో ఎటువంటి ఇళ్ల స్థలాలు కబ్జాలు జరగలేదని స్థానిక ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన్న అప్పలనాయుడు చెప్పడం హాస్యాస్పదంగా ఉందని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ అన్నారు. ఇందిరమ్మ కాలనీ లో జరుగుతున్నటువంటి భూకబ్జాలపై విలేకరులతో మాట్లాడుతూబొబ్బిలి పట్టణంలో గల ఇందిరమ్మ కాలనీలో ప్రస్తుతం నిర్వహించిన సర్వే అధికార పార్టీ నాయకుల కనుసనల్లోనే జరుగుతుందని గతంలో సిపిఐ పార్టీ తెలియజేసిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు కానీ అసలైన ఇళ్ల స్థలాల దొంగలు దర్జాగా అక్రమ ఇళ్ల నిర్మాణాలుచేపట్టి లక్షలాది రూపాయలకు అమ్ముకున్నారని. ఇందిరమ్మ కాలనీలో పేదల కట్టిన ఇల్లులు ఎలా ఉన్నాయో. కబ్జాదారులు కట్టిన ఇల్లు ఎలా ఉన్నాయో ఒక్కసారి ఎమ్మెల్యే పరిశీలన చేయాలని కోరారు. ఏదైతే ఇందిరమ్మ కాలనీలో అక్రమ కట్టడాలు కట్టారో వాటిని జెసిబి తో తొలగిస్తానని చెప్పిన ఎమ్మెల్యే ఇప్పుడేమో ఇందిరమ్మ కాలనీలో ఎటువంటి ఆక్రమణలు జరగలేదని చెప్పడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. అక్రమ కట్టడాలపై రెవెన్యూ యంత్రాంగం. మున్సిపల్ యంత్రాంగం దృష్టి సారించడం లేదని. ఎమ్మెల్యే చెప్పిన ఇందిరమ్మ కాలనీవివరాలు బొబ్బిలి పట్టణ ప్రజానీకానికి అందరికీ ముందే తెలుసునని. ఎటువంటి ఆక్రమణలు జరగకపోతే ఇందిరమ్మ కాలనీకి సంబంధించిన రికార్డులను రెవెన్యూ ఆఫీసులో ఎందుకు ఎవరు మాయం చేశారో ముందు రెవెన్యూ యంత్రాంగం సమాధానం చెప్పాలని అన్నారు. మొత్తం రెవెన్యూ వారిచే 2459 ఇళ్ల స్థలాలతో ఇందిరమ్మ కాలనీ లేఅవుట్ ఏర్పాటు చేశారని. వీటిలో1424 మంది లబ్ధిదారులు ఇల్లు కట్టుకున్నారని.479 మంది పునాదులు వేసి విడిచిపెట్టారని.556 ఖాళీ స్థలాలు ఉన్నాయని ఎమ్మెల్యే తెలియజేశారని కానీ నిబంధనలకు విరుద్ధంగా అర్హులు కాని వారు ఎంతమంది అక్రమంగా కబ్జా చేసిన స్థలాల వివరాలను ప్రజలకు తెలియజేయకపోవడం వెనుక ఆంతర్యం ఏమిటని...? ప్రశ్నించారు. ఇందిరమ్మ కాలనీలో కొంతమంది ఈ మధ్యనే చోటా నాయకులుగా చలామణి అవుతూ ఇళ్ల స్థలాల విషయంలో చాలావరకు డబ్బులు వసూలు చేశారని ఆరోపించారు. ఇందిరమ్మ కాలనీలో స్థానికేతరులకు కూడా పట్టాలు ఇచ్చారంటే అవినీతి ఏ స్థాయిలో జరిగిందోలి అర్థమవుతుందన్నారు.హై వోల్టేజ్ కరెంటు వైర్లు కింద నిరుపేదలైనటువంటి కొంతమంది వ్యక్తులు పాకలు వేసుకొని నివసిస్తుంటే. వెంటనే స్పందించిన మున్సిపల్ యంత్రాంగం హుటాహుటిన వెళ్లి జెసిబి లతో ఆ పాకలను కూల్చేసిన మున్సిపల్ యంత్రాంగం. అదే కరెంటు వైర్లు కింద ఉన్న ఇండ్లను ఏమి పడగొట్టలేదని ప్రశ్నించారు. పేదలకు ఒక న్యాయం.. ? డబ్బున్న వాళ్లకు ఒక న్యాయమా అని ప్రశ్నించారు ఇప్పటికైనా మున్సిపల్ మరియు రెవెన్యూ యంత్రాంగం చేస్తున్నటువంటి సర్వే నిష్పక్షపాతంగా జరగలేదని. ఇందిరమ్మ కాలనీలో జరిగినటువంటి భూ కబ్జాలపై త్వరలో ప్రత్యక్ష ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కోట అప్పన్న సిపిఐ పట్టణ కార్యదర్శి మునకాల శ్రీనివాస్. సిపిఐ పట్టణ నాయకులు పాలూరి కృష్ణ పాల్గొన్నారు.

హామీలు నెరవేర్చకుంటే వెనక్కి తగ్గేది లేదు ...!

- మున్సిపల్ కార్మికులకు అండగా ఏఐటీయూసీ
- ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి బుగత అశోక్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : ఇచ్చిన హామీలు నెరవేర్చుకుంటే వెనక్కి తగ్గేది లేదని మున్సిపల్ కార్మికులకు అండగా ఏఐటీయూసీ ఎన్నడూ ఉంటుందని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బుగత అశోక్ అన్నారు గురువారం నుండి మున్సిపల్ కార్మికుల సమ్మె ప్రారంభమయింది దీనిలో భాగంగా స్థానిక మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం వద్ద మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్.రంగరాజు, జె.కామేష్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు ఈ కార్యక్రమానికి విచ్చేసిన బుగత అశోక్ మాట్లాడుతూ ఎన్నికల ముందుచేసిన పాదయాత్రలో మున్సిపల్ కార్మి కుల పెండింగ్ సమస్యలు మొత్తం పరిష్కారం చేస్తానని, సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం సమానపనికి సమానవేతనం ఇస్తానని, కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తులను పర్మినెంట్ చేస్తానని చెప్పిన జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక ఒడ్డు చేరాక తెప్ప తగలేసారని ఆగ్రహం వ్యక్తంచేశారు. వైసిపి ప్రభుత్వ ప్రజాప్రతినిధులకి, పనికి మాలిన సలహాలు ఇస్తున్న సలహాదారులకి లక్షల్లో జీతాలు ఇస్తున్న ముఖ్య మంత్రికి పారిశుధ్య కార్మికులకి 26 వేలు ఇవ్వడానికి ఎందుకు చేతులు రావడం లేదని ప్రశ్నించారు. అందుకే హామీలు అమలు చేసే వరకు జనవరి 3వ తేదీ నుండి ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో దశల వారి ఆందో ళన కార్య క్రమాలు చేపట్టినప్పటికీ జగన్ మొండిపట్టు విడనాకపోవడం అన్యాయం అన్నారు. మున్సిపల్ ఇంజనీరింగ్,పారశుద్ధ్య కార్మికులు అని తేడాలేకుండా 26 వేలు కనీస వేతనాలు ఇవ్వాలన్నారు, హాస్పిటల్స్, స్కూలల్లో పనిచేస్తున్న స్వీపర్స్, సెక్యూరిటీ గార్డులకి కేవలం 6 వేలు నుంచి 10 వేలు మాత్రమే వేతనం ఇస్తూ గొడ్డుచాకిరి చేపిస్తున్నారన్నరనీ మండిపడ్డారు. ఫుల్ టైమ్ వర్కర్లుగా గుర్తించి కనీస వేతనాలు ఇవ్వాలన్నారు, ఆప్కాస్ లో నెలకొన్న సమస్యలు పరిష్కరించడంలో విఫలమయ్యారన్నారు, 62 సం,లు పూర్తి అయిన, అనారోగ్యం పాలైన కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులను తీసుకోవాలన్నారు, మున్సిపల్ కార్మిక సంఘం నాయకులతో చర్చించి సమస్యలు పరిష్కరించాలన్నారు, ప్రభుత్వం వెంటనే మొండి వైఖరి విడనాడి మున్సిపల్ కార్మికుల కు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని లేకుంటే రానున్న కాలంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు తుపాకుల శ్రీను, కళ్యాణం శ్రీను, దలాయ శ్రీను, మున్సిపల్ కాంట్రాక్ట్, పర్మినెంట్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందాలి

ఎమ్మెల్యే బడుకొండ అప్పలనాయుడు

విశాలాంధ్ర-డెంకాడ: రాష్ట్రంలోని ప్రతి పేదవాని ఇంటి వద్దకే ప్రభుత్వ పథకాలు చేరాలని అందరూ సంతోషంగా జీవించాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి లక్ష్యమని అన్నారు గురువారం ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన పెన్షన్ పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొత్తం డెంకాడ మండలానికి 7900 పెన్షన్లు ఇస్తున్నామని ఇందుకుగాను ప్రతి నెల రెండు కోట్ల 24 లక్షల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు పెడుతుందని రాష్ట్ర ప్రభుత్వం నవరత్నాల్లో భాగంగా పెన్షన్ పథకాన్ని తీసుకొచ్చారని జగన్ మోహన్ రెడ్డి చెప్పిన విధంగానే పెన్షన్ ని 3000 రూపాయలకు పెంచారని అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్ అందిస్తున్నామని దీనికోసం పార్టీలు చూడటం కులాలు చూడటం లేదని అన్నారు రానున్న మరో రెండు నెలల్లో ఎలక్షన్లు రానున్నాయని మళ్లీ వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా చేసుకోవాలని కోరారు ప్రతి ఒక్కరూ జగన్ చేసిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలని మరోసారి వైయస్సార్సీపి పార్టీని గెలిపిస్తే ఉత్తరాంధ్రని అభివృద్ధి చేసుకోవచ్చని విశాఖకు ఆర్థిక రాజధాని వస్తుందని భోగాపురం ఎయిర్పోర్ట్ కూడా రానున్న కాలంలో నిర్మాణం పూర్తి చేసుకొని నిరుద్యోగులకు ఉపాధి హామీలకు ఉపయోగ పడుతుందని అన్నారు ఎలక్షన్లు దృష్టిలో పెట్టు కుని రానున్న రోజుల్లో మీ వద్దకు తెలుగుదేశం జనసేన పార్టీ వాళ్ళు వచ్చి ఇవ్వలేని హామీలతో మీ ముందుకు వస్తారని వారి మాటలు మీరు నమ్మవద్దని మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేసిన 14 సంవత్సరాల పరిపాలన మీరందరూ చూసి ఉన్నారని ఇచ్చిన మాటకి కట్టుబడలేని వ్యక్తిని కాబట్టి అందరూ మీ ఇంట్లో జరిగిన అభివృద్ధి చూసి ఓటు వేయాలని కోరారు అనంతరం కొత్తగా పెన్షన్లు వచ్చినవారికి ఆయన చేతుల మీదుగా పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో డిడి స్వరూప రాణి యువ పి ఆర్ డి సంబంధిత శాఖ అధికారులు ఎంపీపీ బంటుపల్లి వాసుదేవరావు వైస్ ఎంపీపీ పిన్నింటి తమ్మి నాయుడు పిఎసిఎస్ అధ్యక్షులు రొంగలి కనక సింహాచలం జడ్పిటిసి బడికొండ లక్ష్మి గ్రామ సర్పంచి లెంక లక్ష్మణరావు ఎంపీటీసీ విసినిగిరి అచ్చమ్మ నాయుడు ఇతర గ్రామ సర్పంచులు ఎంపీటీసీలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పింఛన్ల పెంపుతో నిరుపేదల ముఖాల్లో వెలుగులు : ఎమ్మెల్యే శంబంగి

విశాలాంధ్ర-తెర్లాం: అర్హతే ప్రామాణికంగా ప్రతి ఒక్క లబ్ధిదారునికి సంక్షేమ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని బొబ్బిలి ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు అన్నారు. గురువారం తెర్లాం మండలంలోని నందబలగ సచివాలయ పరిధిలో నిర్వహించిన పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.అనంతరం రాష్ట్ర ప్రభుత్వం 2750 నుండి 3000 రూపాయలు పెంచిన పెన్షన్‌లను లబ్ధిదారులకు ఆయన చేతులు మీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా అర్హతే ప్రామాణికంగా ప్రతి ఒక్క లబ్ధిదారునికి సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. అవినీతిరహిత పరిపాలన జగన్మోహన్ రెడ్డి అందిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మి శ్రీనివాసరావు, ఎంపీపీ ప్రతినిధి నర్సుపల్లి బాబ్జిరావు,సర్పంచ్ పైడితల్లి,మండల పార్టీ అధ్యక్షుడు తెంటు సత్యం నాయుడు,ఎంపీడీఓ శంబంగి రామకృష్ణ,తహశీల్దార్ రత్నకుమార్,వైసీపీ నాయకులు యర్రా రామినాయుడు, బొమ్మి తిరుపతి, శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి సైక్లింగ్ పోటీలకు గణేష్ ఎంపిక

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : 28వ సీనియర్ ,జూనియర్, సబ్ జూనియర్ జాతీయస్థాయి సైక్లింగ్ పోటీలకు విజయనగరం జిల్లా, గంట్యాడ మండలం, ఆర్.వసంత గ్రామానికి చెందిన దమరసింగ్ గణేష్ ఎంపికైనారు. ఈనెల 9వ తేదీ నుండి 12 తేదీ వరకు కర్ణాటక రాష్ట్రం విజయపూర్ లో ఈ పోటీలు జరగనున్నాయి. ఆంధ్రప్రదేశ్ సైక్లింగ్ టీమ్ తరుపున గణేష్ ఈ పోటీల్లో పాల్గొంటారు.ఈ సందర్భంగా గణేష్ కు విజయనగరం జిల్లా ఒలింపిక్ అధ్యక్ష, కార్య దర్శులు గురాన అయ్యలు, సి హెచ్ వేణుగోపాలరావులు, జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం.ఎస్.ఎన్ రాజు, సపక్ తక్రా కార్యదర్శి రాజేష్ అభినందనలు తెలిపారు. ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందజేశారు.

ఇచ్చిన హామీని అమలు చేసిన ఘనత జగన్‌దే

పింఛన్ల పంపిణీలో ఎమ్మెల్యే కడుబండి

విశాలాంధ్ర-జామి: ఎన్నికల ముందు పించన్ మొత్తాన్ని రూ.3వేలకు పెంచి ఇస్తానని, ఈమొత్తాన్ని దశల వారీగా పెంచుతానని ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి అయ్యాక ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న ఘనత కేవలం మన జగన్‌మోహనరెడ్డికే దక్కుతుందని ఎస్‌కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో నూతనంగా పెంచిన పించన్ మొత్తాన్ని లబ్ధిదారులకు అందజేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే చేతుల మీదుగా లబ్ధిదారులకు పింఛన్ నగదును అందజేసారు. ఈసందర్భంగా లబ్ధిదారులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొన్ని దుష్ట శక్తులు ప్రజలను మాయమాటలతో మార్చాలని చూస్తున్నాయని, అలాగే ఎన్నికల ముందు పసుపు చొక్కాలతో వేషగాళ్ళు మీఇంటికి వస్తారని అటువంటి వారి పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. వారి కల్లబొల్లి మాటలకు తగిన విదంగా సమాధానం చెప్పాలని, జగనే మాకు మరోసారి సిఎం అని చెప్పాలని సూచించారు. నేడు ప్రభుత్వం సంక్షేమ పథకాలను ఇస్తున్నది కేవలం పేద ప్రజలకేనని అన్నారు. అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. కానీ ప్రతిపక్ష పార్టీల నేతలు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. జామి మండలానికి సంభందించి మొత్తం 25 పంచాయితీలలో9,457 పింఛన్లు ఉన్నారు. వీరికి పెరిగిన మొత్తంతో కలిపి రూ.2కోట్ల73లక్షల83వేలను అందజేయడం జరుగు తోందన్నారు. ఎంపిడివో ఎం.సతీష్ అధ్యక్షతన జరిగిన ఈసమావేశంలో ఎంపిపి ఎస్.అరుణ, వైస్‌ఎంపిపిలు గేదెల వెంకటరావు, ఎన్నింటి విజయలక్ష్మి, రాష్ట్ర కార్పొరేషన్ డైరక్టర్ చలుమూరి సత్యారావు, జెసిఎస్ చైర్మన్ సిరెడ్డి చంద్రునాయుడు,అన్ని గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, సచివాలయాల సిబ్బంది, మండలస్థాయి అధికారులు పాల్గొన్నారు.

రైస్ మిల్లు కొచ్చిన లోడింగ్ ధాన్యాన్ని వెంటనే అన్‌లోడింగ్ చేయాలి

విశాలాంధ్ర-బొబ్బిలి : రైస్ మిల్లుల యాజమాన్యాలు మిల్లులకు వచ్చే ధాన్యాన్ని వేగవంతంగా అన్లోడింగ్ చేయాలని రెవిన్యూ డివిజనల్ అధికారి ఆదిమూలం సాయి శ్రీ ఆదేశించారు. గురువారం మండల పరిధిలో కృష్ణాపురం విజయ్ గౌరి మోడ్రన్ రైస్ మిల్లును, విజయలక్ష్మి మోడరన్ రైస్ మిల్లులను ధాన్యంలో పరిశీలన చేశారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై ఉప తహశీల్దార్ రెడ్డి సాయి కృష్ణ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కొండలావేరు పంచాయతీలో గాలికుంటువ్యాధి టీకాలు

విశాలాంధ్ర-మెరకముడిదాం : మండల పశువైద్యాధికారి అయ్యిన డాక్టర్ సిహెచ్ హైమావతి, అశోక్ ఆధ్వర్యంలో సుమారుగా 80 పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో గాలికుంటు వ్యాధి టీకాలు నాలుగు నెలలు పైబడిన ఆవుపెయ్యల దగ్గర నుంచి అన్ని పశువులకు వేయించుకోవాలని మరియు మిగిలిన గ్రామంలో కూడా అన్ని పశువులకు వేయుంచుకోవటం వలన ఆవులు, గేదెలు మరియు దూడల్లో మరణాల శాతాన్ని తగ్గించటంతో పాటు పాల దిగుబడి తగ్గకుండా మన పశువులను రక్షించుకోవచ్చు అని మండల పశువైద్యాధికారి అయ్యిన డాక్టర్ సిహెచ్. హైమావతి రైతులకు వివరంగా వివరించారు. ఈ కార్యక్రమంలో గౌరవ సర్పంచ్ కుమారపు కళావతి గ్రామ పెద్దలు,వాలంటీర్స్,వాక్సినేటర్స్ అయ్యిన పశు సంవర్ధక సహాయకులు,వై అశోక్, మరియు జి.ఆదినారాయణ పాల్గున్నారు.

నడిపిల్లి ఊరిలో జనవాణి



విశాలాంధ్ర-పూసపాటిరేగ : నెల్లిమర్ల నియోజవర్గం పూసపాటిరేగ మండలం నడిపిల్లి గ్రామంలో లోకం మాధవి గురువారం ఇంటింటి జనసేన జనంలోకి తీసుకెళ్ళారు. జనసేన పార్టీ సిద్ధాంతాలను, జనసేన పార్టీ మేనిఫెస్టోను జనాలకు వివరించడం జరిగింది. ఆయా గ్రామాలలో డిగ్రీ చదువుకున్న నిరుద్యోగులకు ఉన్నారు, రోడ్లు, కాలువలు, వీధి దీపాలు సరిగా లేవని, పథకాలు అమలు తీరులో అధికార వైసిపి ప్రభుత్వం పక్షపాతి తీరు వ్యవహరిస్తుందని ప్రజలు వాపోయారు వచ్చే ఎన్నికల్లో ప్రస్తుత అధికార వైసిపి ప్రభుత్వానికి పొరపాటున కూడా ఓటు వేయమని ప్రజలు ఆమె తో అన్నారు. ప్రభుత్వ యంత్రాంగా పనితీరు అసలేమీ బాగాలేదని అర్హులైన లబ్ధిదారులకు పథకాలు చేరటం లేదు మరియు వితంతువులకు వృద్ధులకు పెన్షన్లు రావటం లేదు. మెరుగైన పరిపాలన సామాజిక న్యాయం జనసేనతోనే సాధ్యమని ప్రతి ఒక్క కుటుంబాన్ని నా కుటుంబ సభ్యులుగా భావిస్తూ నిష్పక్షపాతంగా సేవ చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం లో జన సేన మండల అధ్యక్షుడు జారపర అప్పుడు దొర ,జన సేన పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

మాట తప్పని, మడమతిప్పని నేత సీఎం జగన్

డీసీసీబీ చైర్మన్ వీవి చిన రామునాయుడు

విశాలాంధ్ర-వేపాడ: మాట తప్పని మడమ తిప్పని నేత సీఎం జగన్మోహన్ రెడ్డి అని డీసీసీబీ చైర్మన్ వీవి చిన రాము నాయుడు అన్నారు. మండలంలోని నీలకంఠరాజపురం పంచాయితీలో లబ్ధిదారు లకు గురువారం ఆయన చేతుల మీదుగా పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చిన రామునాయుడు మాట్లాడుతూ నీలకంఠ రాజపురం పంచాయితీ పరిధిలోని పెద గుడిపాల, భర్తవానిపాలెం, జమ్మాదేవిపేట,వంటాకువానిపాలెం తదితర గ్రామాలలో 431మందికి పింఛన్లు అందిస్తున్న ఘనత సీఎం జగన్ కే దక్కుతుందన్నారు. ఒక పక్క రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ మరో పక్క సంక్షేమ పథకాలను అమలు చేస్తూ పేదరిక నిర్మూలనకు చేస్తున్న కృషిని ప్రజలు గుర్తించి పార్టీలకు అతీతంగా జగన్ ను మరోసారి ముఖ్యమంత్రిగా చేసే గురుతర బాధ్యతను ప్రతి ఒక్కరూ తీసుకోవాలన్నారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకూ అందరి కష్ట సుఖాలను దృష్టిలో పెట్టుకొని ఆరోగ్యశ్రీ పథకం పరిమితిని రూ. 25లక్షలకు పెంచిన గొప్ప మనసున్న మనిషిగా ఆయనను గుర్తించి వైసీపీని గెలిపించాలన్నారు. వైసీపీ పాలనలో అన్ని వర్గాలను అన్ని రంగాలను అభివృద్ధి పథంలో నడిపిస్తున్న జగన్ వెంట మనమంతా కలిసి నడుద్దామని చిన రాము నాయుడు పిలుపునిచ్చారు. ఈ పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో కొత్తవలస మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ మూకల కస్తూరి, ఉపసర్పంచ్ కండివల్లి పెద నాయుడు,పంచాయతీ కార్యదర్శి అప్పలనాయుడు,పలువురు లబ్ధిదారులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకులు సమ్మెను విరమించి విధుల్లోచేరండి

కలెక్టర్ నిషాంత్‌కుమార్ విజ్ఞప్తి

విశాలాంధ్ర-పార్వతీపురం: అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు 11 డిమాండ్లతో గత నెల 12 నుంచి నిరవధిక సమ్మె చేస్తున్నారని, ఇప్పటికైనా సమ్మె విరమించి విధుల్లో చేరాలని కలెక్టర్ నిషాంత్‌కుమార్ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. మంత్రుల బృందం, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ముఖ్య కార్యదర్శి మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ, ఆర్థిక శాఖ వివిధ స్థాయిలలో ప్రభుత్వం అనేక దఫాలుగా చర్చలు చేసిన తరువాత, ప్రభుత్వం కొన్ని డిమాండ్ల ను అంగీకరించిందని వాటిని పరిశీలించి సమ్మెను విరమించి అంగన్వాడి కేంద్రాలను ప్రారంభం చేయాలని కోరారు. సప్లిమెంటరీ న్యూట్రిషన్ ప్రోగ్రాం యొక్క లక్ష్యాలు గర్భిణీ స్త్రీలు మరియు పాలిచ్చే తల్లులు, 7 నెలల నుండి 3 సంవత్సరాల పిల్లలకు మరియు 3 సంవత్సరాల నుండి 6 సంవత్సరాల పిల్లలకు నిరంతరం పోషకాహార సహాయాన్ని అందజేయడం సిబ్బంది సమ్మె వలన వారి విధులకు హాజరు కాకపోవడం వలన, పోషకాహార కిట్‌లు, టి హెచ్ ఆర్ మరియు గుడ్డు& పాలు మరియు పంపిణీ చేయబడిన సప్లిమెంటరీ న్యూట్రిషన్ లబ్ధిదారులకు అందడం లేదన్నారు.. అంతేకాకుండా, గర్భిణీలు, పాలిచ్చే తల్లులు 06 నెలలు-6 సంవత్సరాల పిల్లలను ఆరోగ్య శాఖ సమన్వయంతో అంగన్ వాడీ కేంద్రంలో వివిధ పెరుగుదల/ఆరోగ్య పారామితులపై పర్యవేక్షన జరగటం లేదన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలలో అందించే సేవలకు ఆటంకం ఏర్పడినందున, గర్భిణులు పాలిచ్చే స్త్రీలు, చిన్న పిల్లలు మరయు అణగారిన వర్గాల యొక్క ప్రయోజనాల దృష్ట్యా అంగన్‌వాడీ కేంద్రాలలో అందించే సేవలను కొనసాగించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పిల్లలకు మరియు గర్భవతులు మరియు బాలింతలకు ఎలాంటి అంతరాయం లేకుండా పోషకాహారాన్ని అదించటానికి, అంగన్వాడి పిల్లల ఆరోగ్య మరియు పోషణ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని సమ్మెను విరమించాలని విజ్ఞప్తి చేస్తున్నామని,ఒకవేళ సమ్మె విరమింప చెయ్యని యెడల ప్రభుత్వ నియమ నిబంధనల అనుసరించి శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

టీడీపీ అధినేత చంద్రబాబు సమక్షంలో చేరిన సర్పంచులు, నాయకులంతా ఒకప్పటి టీడీపీ వారే

విశాలాంధ్ర-సీతానగరం: పార్వతీపురం నియోజకవర్గంలోని సీతానగరం మండలం నుండి బుదవారం విజయవాడలో టిడిపి అధినేత చంద్రబాబు సమక్షంలో చేరిన సర్పంచులు,పలువురు నాయకులు 2019ముందు టీడీపిలో ఉండి స్వార్ధ ప్రయోజనాల కోసం అప్పట్లో వచ్చి ఇప్పుడు మరలా స్వంత గూటికి చేరినట్లు మండల వైఎస్సార్సీపీ ప్రజా ప్రతినిదులు,నాయకులు తెలిపారు. గురువారం స్థానిక వైఎస్సార్సీపీ పార్టీ కార్యాలయంలో పత్రికా విలేకరులతో మాట్లాడారు. పెదంకలం సర్పంచ్ బలగ శ్రీనివాసరావు, దయానిధిపురం సర్పంచ్ తెంటు రామారావు,బక్కుపేట సర్పంచ్ గొట్టాపు అప్పారావు, చిన అంకలం సర్పంచ్ పోల తిరుపతిరావు తదితర ప్రజా ప్రతినిదులు,గాదెలవలస నాయకులు భోగి శంకరరావు,చుక్క వేణుగోపాల నాయుడు, బూర్జ మాజీ సర్పంచ్ నీరస జ్యోతి,దయానిధిపురం ఇరిగేషన్ మాజీ చైర్మన్ పోలపరశురాంలు వారిస్వార్ధ ప్రయోజనాల కోసమే అప్పట్లో ఎమ్మెల్యే ఎన్నికలు పూర్తయ్యాక వైఎస్సార్సీపీలో చేరినట్లు తెలిపారు. ఆయా గ్రామాల నుంచి సర్పంచులు, నాయకులు టిడిపిలో చేరారు తప్ప ప్రజలు,కార్యకర్తలు ఎవరూ పార్టీనీ వీడలేదని తెలిపారు.2019 శాననసభ ఎన్నికల్లో ఎమ్మెల్యే జోగారావుకు ఎనిమిదివేలు మెజార్టీరాగా, రానున్న ఏప్రిల్ నెలలో జరగనున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే జోగారావుకు అప్పటికంటే మెజారిటీ పెరగడం ఖాయమని తెలిపారు. ఈసమావేశంలో ఎంపిపి బలగ రవణమ్మ, జెడ్పీటీసీ బాబ్జి, వైఎస్సార్సీపీ అధ్యక్షుడు బొంగు చిట్టిరాజు, ఎంపిపి ప్రతినిది బలగ శ్రీరాములు, వైఎస్సార్సీపీ జిల్లా కార్యదర్శి పోల ఈశ్వర నారాయణ,మాజీ ఎంపిపి రత్నాకర్, ఆర్వీ పార్థసారథి,గాదెలవలస సర్పంచ్ బొన్నాడ అన్నపూర్ణ తిరుపతిరావు, బక్కుపేట మాజీ సర్పంచ్ బక్కు శ్రీదేవిసూర్యనారాయణ, తేలు అప్పారావు, తేలు లక్ష్మణ,చినఅంకలం మాజీ సర్పంచ్ దోకల నరహరి, బొంగు తిరుపతిరావు, దయానిధిపురం సర్పంచ్ యాళ్ళ రాధాకృష్ణ, గెడ్డలుప్పి సర్పంచ్ అల్లు తిరుపతిరావు తదితరులు పాల్గొని మాట్లాడారు.

గులి రాగి విధానాన్ని విస్తరించాలి

రాష్ట్ర ప్రకృతి వ్యవసాయ సలహాదారు దేవుళ్ళు

విశాలాంధ్ర-పాచిపెంట: రైతులకు రెండింతల ఆదాయాన్ని ఇచ్చే గులిరాగి విధానాన్ని విరివిగా తెలియజేసి గులి రాగి విధానాన్ని విస్తరింప చేయాలని రాష్ట్ర ప్రకృతి వ్యవసాయ సలహాదారు దేవుళ్ళు అన్నారు ఈ పంటను సరిగ్గా పండిస్తే ఖర్చులు ఫోను 60 వేల రూపాయలకు పైగా ఒక ఎకరానికి ఆదాయం వచ్చే అవకాశం ఉన్నందున ప్రకృతి వ్యవసాయ సిబ్బంది తప్పనిసరిగా గులి రాగి పద్ధతిని ప్రోత్సహించాలని వ్యవసాయ సిబ్బందికి సూచనలు ఇచ్చారు స్థానిక వెలుగు కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రీజినల్ స్థాయి శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అతి తక్కువ నీటితో అధిక ఆదాయాన్ని ఇవ్వడమే కాకుండా పోషక సంక్షోభాన్ని నివారించే దిశగా చిరుధాన్యాలను ప్రోత్సహించాలన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న రీజనల్ వ్యవసాయ అధికారి కే ప్రకాష్ సమీక్షను నిర్వహిస్తూ క్యాడర్ తప్పనిసరిగా విత్తనం నుండి విత్తనం వరకు రైతులకు ప్రకృతి వ్యవసాయంలో తోటపాటున అందిస్తూ రాబోయే ఖరీఫ్ సీజన్లో ప్రకృతి వ్యవసాయాన్ని సాలూరు డివిజన్ పరిధిలో విస్తరింప చేయాలని ప్రకృతి వ్యవసాయ విస్తరణకు ఎలాంటి ఇబ్బం దులు ఉన్న తెలియజేయాలని అన్నారు. గ్రామస్థాయి వివోలతో కలసి పనిచేయాలని కోరారు.ప్రకృతి వ్యవసాయ రాజీలేని సూత్రాలను పాటించాలని తెలిపారు. అలాగే ప్రకృతి వ్యవసాయ త్వరిత గతి విస్తరణకు చేపట్టాల్సిన కార్యక్రమాలను క్యాడర్ నుండి తెలుసుకున్నారు జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ షణ్ముఖ రాజు మాట్లాడుతూ క్లస్టర్ లను ఏర్పాటు చేసుకుంటూ గ్రామస్థాయి వ్యవసాయ సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ ప్రకృతి వ్యవసాయ కార్యక్రమాలను రైతు భరోసా కేంద్రాలు స్థాయిలో రైతులకు తెలియజేయాలని ముందుగా కేడర్ అందరూ కూడా తమ సొంత క్షేత్రాలలో ప్రకృతి వ్యవసాయాన్ని పాటించాలని వాటి ఫలితాలను రైతులకు తెలియజేయాలని కోరారు. ముందుగా మాతుమూరు గోగడ వలస గ్రామాలలో ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను వివిధ రకాల ప్రకృతి వ్యవసాయ పంటల నమూనాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రిజనల్ వ్యవసాయ అధికారి శ్యాంసుందర్ వ్యవసాయ అధికారి కే తిరుపతి రావు మరియు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష విజయవంతంగా నిర్వహించాలి

విశాలాంధ్ర-పార్వతీపురం: జగనన్న ఆరోగ్య సురక్ష విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా కె ఎస్ జవహర్ రెడ్డి అన్నారు. జిల్లా కలెక్టర్ లతో వివిధ అంశాలపై సంబంధిత ఉన్నత అధికారులతో కలిసి గురువారం సమీక్షించారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా మందులు, పరికరాలు పూర్తి స్థాయిలో సరఫరా జరిగిందని అన్నారు. అనుభవం కలిగిన స్పెషలిస్ట్ డాక్టర్ సేవలు ఎక్కువగా వినియోగించుకొనుటకు దృష్టి సారించాలని సూచించారు. వై యస్ ఆర్ ఆరోగ్య శ్రీ పథకం క్రింద వైద్య ఖర్చులు రూ.25 లక్షల వరకు పెంచడం జరిగిందని, వీటిపై అందరికీ అవగాహన కల్పించాలని ఆయన అన్నారు. ఆరోగ్య శ్రీ కార్డు వివరాలు గ్రామ, వార్డు సచివాలయం వాలంటీర్ యాప్ లోను, ఆయుష్మాన్ భారత్ కార్డు వివరాలు అయుష్మాన్ భారత్ యాప్ లోనూ నమోదు చేయాలని ఆయన స్పష్టం చేశారు. రీసర్వే, జల్ జీవన్ మిషన్ పనులు వేగవంతం చేయాలని, ఉపాధి హామీ పనులపై దృష్టి సారించాలని ఆయన ఆదేశించారు.ఈవీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, జాయింట్ కలెక్టర్ ఆర్. గోవింద రావు, జిల్లా రెవిన్యూ అధికారి జె. వెంకట రావు, కె ఆర్ ఆర్ సి ఎస్డిసి జి కేశవ నాయుడు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి బి. జగన్నాథ రావు, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. రామ చంద్ర రావు, జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజినీరింగ్ అధికారి ఓ. ప్రభాకర రావు, జిల్లా సర్వే సెటిల్మెంట్ అధికారి కె. రాజ కుమార్, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి ఎం ఎస్ రాణి, తదితరులు పాల్గొన్నారు.

24వ రోజుకు చేరిన అంగన్వాడీ కేంద్రాల సిబ్బంది సమ్మె

విశాలాంధ్ర-సీతానగరం : సమస్యల పరిష్కారం కోరుతూ గత 24రోజులుగా అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు చేస్తున్న సమ్మె గురువారం కూడా నిర్వహించారు. అంగన్వాడీ కేంద్రాల సిబ్బంది కోర్కెలు తీర్చాలని వారంతా పెద్దఎత్తున నినాదాలుచేస్తూ మోకాళ్ళపై నిలబడి అరకొర వేతనాలతో ఎలా బతకాలని ప్రశ్నిస్తున్నారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు గవర వెంకటరమణ, అంగన్వాడి యూనియన్ జిల్లా నాయకులు గంట జ్యోతి, వెన్నెల రామలక్ష్మి,మండల నాయకులు మడక సత్యవతి, పి.యశోద వంగపండులక్ష్మి, కే, శైలజ మరిశర్ల సునీత, పి సత్యవతి, రెడ్డి రామలక్ష్మి, ఎం సునీత, పుణ్యవతి తదితర అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు భామినిలో జగనన్నకు చెబుదాం

విశాలాంధ్ర-పార్వతీపురం: మండల స్థాయిలో జిల్లా కలెక్టర్ నేతృత్వంలో నిర్వహించే జగనన్నకు చెబుదాం కార్యక్రమం శుక్రవారం భామిని మండలంలో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ తెలిపారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. శుక్రవారం ఉదయం 10 గంటల నుండి భామిని మండల పరిషత్ కార్యాలయంలో జగనన్నకు చెబుదాం కార్యక్రమం జరుగుతుందని ఆయన చెప్పారు. ప్రజలు తమ అర్జీలను సమర్పించవచ్చని తెలిపారు. జిల్లా అధికారులు అందరూ హాజరు కావాలని ఆయన ఆదేశించారు.

100 లీటర్ల నాటుసారా తో వ్యక్తి అరెస్టు

విశాలాంధ్ర కొమరాడ : 100 లీటర్ల నాటు సారా తో వ్యక్తిని అరెస్టు చేసినట్లు కొమరాడ ఎస్సై కె. నీలకంఠం తెలిపారు. గురువారం స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద నాటు సారా ఈ సందర్భంగా పట్టుబడిన వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు మీడియా సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ , అక్రంగా నాటు సారా తరలిస్తున్న వ్యక్తిని వాహన తనిఖీల్లో అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. ఒడిస్సా రాష్ట్రం చెందిన వ్యక్తి ద్విచక్ర వాహనంపై 100 లీటర్ల నాటు సారా తరలిస్తున్నట్లు గుర్తించమని తెలిపారు. ఈ మేరకు వ్యక్తిని అదుపులోకి తీసుకొని పట్టుకున్న సారాను సీజ్ చేసినట్లు తెలిపారు. నాటు సారా తరలింపుకు వినియోగించిన ద్విచక్ర వాహనాన్ని సీజ్ చేసి పోలీస్ స్టేషన్లో పెట్టినట్లు తెలిపారు. ఈ తనిఖీలలో స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

వైసీపీ లో చేరిన 40 కుటుంబాలు

విశాలాంధ్ర-కురుపాం: మన్యం జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శత్రుచర్ల పరీక్షిత్ రాజు ,రాష్ట్ర మాజీ ఉప ముఖ్య మంత్రి కురుపాం శాసన సభ్యులు పాముల పుష్ప శ్రీవాణీ ఆధర్వంలో కురుపాం మండలం బియ్యలవలస పంచయతి దురుబిలి గ్రామం నుండి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు నచ్చి 40 కుటుంబాలు టీడీపీ ,తదితర పార్టీ ల నుండి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరందరికీ పరీక్షిత్ రాజు పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. అన్ని వర్గాలు వారికి వైఎస్సార్ కాంగ్రెస్ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శెట్టి పద్మావతి ,వైసీపీ నాయకులు నాగేశ్వరరావు , పువ్వుల వికాస్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన భువనేశ్వరి



విశాలాంధ్ర - సీతంపేట/భామిని: పాలకొండ నియోజక వర్గం, భామిని మండలం, బిల్లమడ గ్రామంలో బర్రి విశ్వనాథం కుటుంబాన్ని నారా భువనేశ్వరి పరామర్శించారు. విశ్వనాథం 57 సంవత్సరాలు 22-10-2023న చంద్రబాబు అక్రమ అరెస్టును తట్టుకోలేక గుండెపోటుతో మరణించారు. వారి కుటుంబాన్ని నారా భువనేశ్వరి పరామర్శించి, వారి యోగక్షేమాలు అడిగితెలుసు కున్నారు. రూ.3లక్షల చెక్కు ఇచ్చి ఆర్థిక సాయం చేశారు.పార్టీ ఎల్ల వేళలా విశ్వనాథం కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండ గా ఉంటుందని ధైర్యం చెప్పారు. రాబోయే ఎన్నికల్లో టీడీపీ భారీమెజార్టీతో గెలుస్తుందని రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ఎన్నికైన అనంతరం మళ్లీ రాష్ట్ర అభివృద్ధి, ప్రజా అభివృద్ధి కోసం సేవలందిస్తారని, పేద ప్రజలందరికీ ఈ పార్టీ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కళా వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

మరుగుదొడ్లను పరిశీలించిన ఈఓపిఆర్డీఓ

విశాలాంధ్ర- సీతానగరం: మండలంలోని పెదభోగిలి గ్రామ పంచాయతీలో కమ్యూనిటీ మరుగుదొడ్లును ఈఓపిఆర్డీ కుమార్ వర్మ పరిశీలించారు. మరుగుదొడ్ల నిర్వహణ గూర్చి వివరించారు. ఈకార్యక్రమంలో సెక్రటరీ లు వెంకటరావు, సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

సంబరంలా... ఊరూరా పింఛన్ల పండుగ

హర్షం వ్యక్తం చేస్తున్న అవ్వాతాతలు

విశాలాంధ్ర-విజయనగరం : ఇంటికి పెద్దకొడుకుగా నిలిచి పేద కుటుంబాలను ఆదుకుంటానని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి ఇచ్చిన హామీ కార్యరూపం దాల్చినందుకు అవ్వాతాతల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. అన్న మాట ప్రకారం పింఛన్ రూ.3వేలకు పెరగడంతో, అవ్వాతాతలు, వితంతువులు, ఒంటరి మహిళలు, చేనేత కార్మికులు, కల్లుగీత కార్మికులు, మత్స్యకారులు, చర్మకారులు, దివ్యాంగుల కళ్లలో సంతోషం తాండవిస్తోంది. ఎంఎల్ఏలు, ఇతర ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో పింఛన్ల పండుగ ఊరూరా ఉత్సాహంగా జరుగుతోంది. ఇచ్చిన హామీకి కట్టుబడి క్రమం తప్పకుండా అర్హులందరికీ పింఛన్లు మంజూరు చేయడమే కాకుండా, పింఛన్ మొత్తాన్ని దశలవారీగా రూ.3వేలకు చేర్చి, ముఖ్యమంత్రి తన మాట నిలబెట్టుకున్నారు. తాజా పెంపుతో జిల్లాలో పింఛన్ల సంఖ్య 2,85,675 కి చేరింది. పింఛన్ల కోసం నెలకు సుమారు రూ.83.54 కోట్లను వెచ్చించారు. డిసెంబరు వరకు పింఛన్ల సంఖ్య జిల్లాలో 2,82,748 ఉండేది. వీటికోసం నెలకు సుమారుగా రూ.76.95 కోట్లను వెచ్చించేవారు. కొత్తగా మరో 3,709 పింఛన్లు ఈ నెలలో మంజూరయ్యాయి. వాస్తవానికి 2019 మే నాటికి జిల్లాలో పింఛన్ల సంఖ్య 2,27,861 ఉండేది. వీటికోసం నెలకు సుమారుగా రూ.53.46 కోట్లను ఖర్చు చేసేవారు. అప్పుడు నెలకు రూ.2వేలు చొప్పున మాత్రమే పింఛన్ ఇచ్చేవారు. రాష్ట్రంలో వైఎస్ జగన్ మోహనరెడ్డి నేతృత్వంలో కొత్త ప్రభుత్వం ఏర్పడిన మరుసటి నెల నుంచే పింఛన్ మొత్తం రూ.250 పెరిగింది. అప్పటినుంచి ఏటా రూ.250 చొప్పున పెరుగుతూ ఈ నాలుగేళ్లలో పింఛన్‌ను రూ.3వేలకు చేరింది. అలాగే పింఛన్ల సంఖ్య కూడా గణనీయంగా పెరిగింది. అర్హతే ప్రామాణికంగా 2020 జనవరి నుంచి 2021 జులై మధ్య 44,735, 2022 జనవరిలో 7,093, 2023 జనవరిలో 19,924 కొత్త పింఛన్లు మంజూరు కాగా, 2024 జనవరిలో 3,709 పెరిగాయి. ఈ నాలుగేళ్లలో జిల్లాలో పింఛన్ల సంఖ్య 75,461 పెరిగి, మొత్తం పింఛన్ల సంఖ్య 2,85,675కు చేరుకుంది. మొత్తం పింఛన్ల కోసం నెలకు సుమారు రూ.83.54 కోట్లు చెల్లించనున్నారు. ఈ జనవరి నుంచి అదనంగా నెలకు సుమారు కోటి,11 లక్షలు వెచ్చిస్తున్నారు. పింఛన్ అందుకోవడం కోసం అప్పట్లో నెలనెలా వృద్ధులు, వికలాంగులు, వితంతువులు పడరాని పాట్లు పడేవారు. గ్రామాల్లో ఎక్కడో ఒకచోట పింఛన్ల పంపిణీ జరిగేది. వృద్ధులు, వికలాంగులు పింఛన్ కోసం క్యూల్లో నిలబడలేక నానా అవస్థలూ పడేవారు. ముఖ్యమంత్రి జగన్ మోహనరెడ్డి రాష్ట్రంలో వలంటీర్ వ్యవస్థను ప్రవేశపెట్టి, ప్రభుత్వ సేవలను ప్రజల ఇంటికే చేర్చారు. వలంటీర్ల ద్వారా ప్రతీ నెలా 1వ తేదీనే లబ్దిదారుల ఇంటివద్దకే ఠంచన్‌గా పింఛన్ పంపిస్తూ, వారి కష్టాలను తొలగించారు. ఇప్పటికే విజయనగరం, బొబ్బిలి అర్బన్, కొత్తవలస, సంతకవిటి, వేపాడ మండలాల్లో ఈ నెల 3వ తేదీ నుంచి కొత్త పింఛన్లను పంపిణీని ప్రారంభమయ్యింది. గురువారం నాడు భోగాపురం, డెంకాడ, గజపతినగరం, జామి, ఎల్.కోట, మెరకముడిదాం, తెర్లాం, వంగర, విజయనగరం కార్పొరేషన్‌లో పింఛన్ల పంపిణీ నిర్వహించారు. శుక్రవారం బాడంగి, చీపురుపల్లి, దత్తిరాజేరు, పూసపాటిరేగ, రేగిడి, ఎస్.కోట మండలాల్లో, శనివారం బొండపల్లి, గరివిడి, నెల్లిమర్ల, నెల్లిమర్ల అర్బన్, రాజాం, రామభద్రాపురం మండలాల్లో, సోమవారం నాడు బొబ్బిలి, గంట్యాడ, గుర్ల, మెంటాడ, రాజాం అర్బన్‌లో పింఛన్ల పంపిణీ జరుగుతుంది.

గతంలో రోజంతా పడిగాపులు

గతంలో పింఛన్ కోసం రోజంతా పడిగాపులు పడేవాళ్లం. వెయ్యి రూపాయలు పింఛన్ దగ్గరనుంచీ మాకు ఇదే పరిస్థితి. జగన్ మోహనరెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక ఈ యాతన లేదు. మేలు లేవకముందే వలంటీర్ తలుపుతట్టి మాకు పింఛన్ ఇస్తున్నారు. ముఖ్యమంత్రి మా కుటుంబాన్ని పెద్దకొడుకులా ఆదుకున్నారు. మాకు కొండంత ధైర్యం వచ్చింది.

- మరిపి కాంతమ్మ, తెర్లాం.

హేట్సాఫ్ జగనన్న,,!

నా భర్త చనిపోయాక నాకు వితంతు పింఛన్ మంజూరు చేశారు. మా అబ్బాయికి కేన్సర్ సోకి ఇబ్బంది పడుతున్న సమయంలో, ఆరోగ్యశ్రీ పథకం ఎంతగానో ఆదుకుంది. బాబుకి కేన్సర్ వ్యాధికి వైద్యం చేయించుకున్నాము. మా అమ్మాయికి వలంటీర్ జాబ్ ఇచ్చి కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకున్నారు.

- ఉమాదేవి, పూసపాటిరేగ.

ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు

పింఛన్ రూ.3వేలకు పెంచడం ద్వారా ముఖ్యమంత్రి జగన్ మోహనరెడ్డి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు. ఎట్టి పరిస్థితిలోనూ ప్రతీ నెలా 1వ తేదీనే మా ఇంటికి పింఛన్ డబ్బులు పంపిస్తున్నారు. పిల్లలపై ఆధార పడకుండా, మా మందులు, ఇతర ఖర్చులకు ఆ డబ్బులు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి.

- చిలుకూరు పాపరత్నం, కర్లాం, చీపురుపల్లి మండలం.

జగనన్నే మళ్లీ రావాలి

ఇంటికి పెద్దకొడుకుగా నిలబడి, మా కుటుంబాన్ని ఆదుకుంటున్న జగనన్నే మళ్లీ రావాలి. ఆయన ఇచ్చిన మాట ప్రకారం పింఛన్ రూ.3వేలకు పెంచారు. ఇతర పథకాలు కూడా మాకు అందుతున్నాయి. ముఖ్యమంత్రి గారికి ఎంతగానో రుణపడి ఉంటాము.

- చొక్కాపు సత్యం, కొత్తరేగ, రామభద్రాపురం మండలం.

చాలా సంతోషంగా ఉంది

ముఖ్యమంత్రి జగన్ మోహనరెడ్డి ఇచ్చిన మాట ప్రకారం పింఛన్‌ను రూ.3వేలకు పెంచారు. ఇదే కాకుండా ఇతర పథకాల ద్వారా మాకు ఎంతో మేలు జరిగింది. చాలా సంతోషంగా ఉంది. మాకు ఎన్నోవిధాలుగా మేలు చేస్తున్న ముఖ్యమంత్రి గరికి కృతజ్ఞతలు.

- నక్కిన లీలావతి, కెల్ల, గుర్ల మండలం.

పోగొట్టుకున్న ఫోన్ తిరిగి అప్పగించిన ఎస్ఐ

విశాలాంధ్ర-కురుపాం: పార్వతీపురం నుంచి కురుపాం విధులకు వస్తున్న స్టేట్ బ్యాంక్ మేనేజర్ ప్రవీణ్ వారం రోజుల కిందట మొబైల్ ఫోన్ పోవడంతో కురుపాం పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేశారు.స్పందించిన ఎస్.ఐ షణ్ముఖ రావు ఆధ్వర్యంలో వారి సిబ్బంది ట్రేస్ ఔట్ చేసి పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌ను బుధవారం స్టేట్‌బ్యాంకు మేనేజర్ ప్రవీణ్ కుమార్ కు ఎస్.ఐ షణ్ముఖరావు అప్పగించారు. ఈఫోన్ విలువ 39వేలు గా పేర్కొన్నారు.

340 లీటర్ల నాటుసారా స్వాధీనం

విశాలాంధ్ర-కురుపాం: స్కార్పియో వాహనంలో నాటుసారా తరలిస్తున్న ముందస్తు సమాచారం తో మూలిగూడ జంక్షన్ చెక్ పోస్ట్ వద్ద 340 లీటర్ల నాటుసారాతో ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని కురుపాం పోలీసులు కేసు నమోదు చేశారు. మంగళవారం రాత్రి ఎల్విన్పేట సిఐ సత్యనారాయణ, కురుపాం ఎస్ ఐ షణ్ముఖరావు లు చెక్‌పోస్ట్ వద్ద వాహనాలు తనిఖీ చేపట్టి అక్రమంగా నాటుసారా తరలిస్తుండగా స్కార్పియో వాహనాన్ని నాటుసారా ట్యూబ్ లు, క్యాన్లతో స్వాధీనం చేసుకున్నారు. ఈసందర్భంగా సిఐ సత్యనారాయణ మాట్లాడుతూ అక్రమంగా నాటుసారా తరలించిన, తయారు చేసినట్లు గుర్తించిన సంబంధించిన వ్యక్తులు పై శాఖ పరమైన చర్యలు తీసు కుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ జీవోలను దగ్ధం చేసిన అంగన్వాడీలు

విశాలాంధ్ర-రామభద్రపురం: ప్రభుత్వము చీకటి జీవోలను తెచ్చి మభ్య పెట్టాలని చూస్తే అంగన్వాడీలు మనసు కరగదని సిఐటియు నాయకులు బలస శ్రీను అన్నారు. గురువారము మండల కేంద్రంలో జాతీయ రహదారి పక్కన సమ్మె శిబిరం వద్ద ప్రభుత్వం జారీ చేసిన జీవోలను అంగన్వాడీ లు దగ్ధం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎంతమంది అధికారులు సమ్మె శిబిరం వరకు వచ్చిన సమ్మె విరమించేది లేదని తేల్చి చెప్పారు. డిమాండ్లన్నీ పరిష్కరించే వరకు సమ్మె కొనసాగుతుందని హెచ్చరించారు. ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా అంగన్వాడి కేంద్రాలను ఎంతవరకు నడిపిస్తారో మేము చూస్తామని ప్రభుత్వానికి సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి నాయకులు రాధా, అరుణ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అంధుల అక్షర ప్రధాత లూయిస్ బ్రెయిలీ జయంతి

విశాలాంధ్ర-తెర్లాం : బాడంగి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రత్యేక ఉపాధ్యాయుడు కొల్లి ఈశ్వరరావు ఆధ్వర్యంలో అంధుల అక్షర ప్రధాత లూయిస్ బ్రెయిలీ జయంతి నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా హెచ్ఎం దత్తి సత్యన్నారాయణ బ్రెయిలీ చిత్రపటానికి పూలమాలతో ఘనంగా నివాళులు అర్పించి మాట్లాడుతూ ప్రపంచంలో అందులు చదువుకొని అన్నిరంగాలలో రాణించటానికి కారణం బ్రెయిలీ కనుగొన్న లిపే కారణమని కావున ప్రపంచమంతా ఈరోజు గుర్తుచేసుకోవటం జరుగుతుందని తెలిపారు.అనంతరం స్పెషల్ ఎడ్యుకేటర్ కొల్లి ఈశ్వరరావు బాడంగి పాఠశాలలో విద్యార్థులకు లూయిస్ బ్రెయిలీ గొప్పతనాన్ని వివరిస్తూ బాడంగిలో 32మంది దివ్యాంగులు చదువుకుంటున్నారని వీరికి రీడర్ అలవెన్స్ ఎస్కార్ట్, స్టైఫండ్, స్కాలర్షిప్స్,ఉచిత ఉపకరణాలు వంటి సౌకర్యాలు కల్పించటం, ఇతర రాయితీలు ఇవ్వటం జరుగుతుందని వీటిని వినియోగించుకోవాలని, ప్రతీ విద్యార్థి బ్రెయిలీ లాంటి మహనీయులను ఆదర్శంగా తీసుకొని ఎదగాలని కోరారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేష్,రామారావు నారమ్మ, కళ్యాణి, సంధ్యారాణి, సత్యన్నారాయణ, దివ్యాంగ విద్యార్థులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న అంగన్‌వాడీల ఆందోళన

విశాలాంధ్ర-పార్వతీపురం/గుమ్మలక్ష్మీపురం: అంగన్వాడి వర్కర్లు హెల్పర్స్ గుమ్మలక్ష్మీ పురం మండల కేంద్రంలో గురువారం వారి సమ్మెను కొనసాగిస్తూ నినాదాలు చేశారు. వారికి ఇచ్చిన హామీలను నెరవేర్చేంతవరకు ఈ సమ్మె కొనసాగుతుందని తెలిపారు. 24రోజులుగా సమ్మెచేస్తున్న ప్రభుత్వం స్పందించకపోవడం వారి డిమాండ్స్ తీర్చకపోవడం ఆశ్చర్యకరమైన అన్నారు. సమస్యలను పరిష్కరించకుండా నోటీసులు పంపించడం సమంజసం కాదని అన్నారు. కనీస వేతనం లేకుండా ఎంతకాలం పనిచేస్తామని ప్రశ్నించారు .ప్రభుత్వం ఎప్పటికైనా స్పందించకపోతే ఈ సమ్మె మరింత ఉధృతం అవుతుందని తెలిపారు.

నీ ఓటు నీ భవిష్యత్ పై ఆర్డీఓ హేమలత ఆధ్వర్యంలో అవగాహన

విశాలాంధ్ర-సీతానగరం: నీఓటు నీభవిష్యత్ పై అవగాహన కల్పిస్తూ సీనియర్ ఓటర్ల అభిప్రాయాలని తెలుసుకొని వారి సూచనలు, సలహాలను పాటించి రానున్న ఎన్నికల్లో అప్రమత్తం కావాలని ఆర్డీఓ హేమలత తెలిపారు. గురువారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ సిబ్బంది, సీనియర్ సిటిజన్స్‌తో సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో తహశీల్దార్ ఎన్వీ రమణ, డిటి చిట్టెమ్మ, ఆర్ఐ శ్రీనువాసరావు, వి ఆర్ ఓలు, సీనియర్ సిటిజన్స్ ఆర్వీ పార్థసారథి, ఇజ్జాడ సింహాచలం పాల్గొన్నారు.

ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల పై ఓటును వేయడం ఎలా?

ఓటర్లకు అవగాహన కల్పించిన బిఎల్ ఓలు

విశాలాంధ్ర-వేపాడ: మండల కేంద్రం వేపాడ గ్రామంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల పై ఓటును వేయడం ఎలా? అనే అంశాలపై గురువారం ఓటర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని 96,97, 98పోలింగ్ కేంద్రాల పరిధిలోని ఓటర్ల సమక్షంలో బిఎల్ ఓలు కొండమ్మ, అరుణకుమారితో పాటు తహసీల్దార్ కార్యాలయం నుండి రాము తదితరులు విచ్చేసి ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలపై గుర్తులు చూపించి ఏ విధంగా ఓటు వేయాలో అవగాహన కల్పించారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు త్వరలో జరగనున్న ఎన్నికల్లో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను వినియోగించే విధానంపై ఓటర్లకు ప్రత్యక్షంగా ఓటు వేసే అవకాశం కల్పించి ఓటర్లను చైతన్యపరిచారు.

జాతీయ స్థాయి స్కూల్ గేమ్స్ బాక్సింగ్ పోటీల్లో విజేతలకు డిప్యూటీ స్పీకర్ కోలగట్ల అభినందనలు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : జాతీయ స్థాయి స్కూల్ గేమ్స్ బాక్సింగ్ పోటీలలో విజేతలైన క్రీడాకారులను డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి అభినందించారు. ఈ మేరకు పథకాల సాధించిన క్రీడాకారులు కోలగట్ల నివాసానికి చేరుకుని పోటీల వివరాలను, విజేతలైన వారి వివరాలను రాష్ట్ర బాక్సింగ్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు డోల మన్మధకుమార్ కోలగట్లకు పరిచయం చేశారు. డిసెంబర్ 24 నుండి 29 వరకు మహారాష్ట్రలోని అకోలా జిల్లాలో అండర్ 19,14 బాక్సింగ్ పోటీలు జరిగాయి. ఈ పోటీలలో నగరానికి చెందిన టి. వసంత్, డి.దేవస్వరూప్ కాంశ్య పథకాలను సాధించారు. పథకాల సాధించిన క్రీడాకారులను అభినందించిన కోలగట్ల వీరభద్ర స్వామి భవిష్యత్తులో కూడా మరింత ప్రతిభను కనబరిచి అంతర్జాతీయ స్థాయిలో కూడా జిల్లా ఖ్యాతిని ఇనుమడింపజేయాలని ప్రోత్సహించారు. కోచ్ బి. ఈశ్వరరావు పాల్గొన్నారు.

పల్లెవెలుగు ప్రయాణీకులకు బహుమతులు పంపిణీ

విశాలాంధ్ర-శృంగవరపుకోట: శృంగవరపుకోట ఆర్టీసీ డిపో పరిధి పల్లెవెలుగు బస్సులలో ప్రయాణించే ప్రయాణికులకు బహుమతులు అందించారు. ఈ స్కీమ్ జామి -విజయనగరం, తాటిపూడి- విజయనగరం, కొట్యాడ-విజయనగరం, గుమ్మకోట రూట్లలో ప్రవేశపెట్టినట్లు స్థానిక డిపో మేనేజర్ కె.రమేష్ గురువారం తెలియజేశారు. ఈ సందర్భంగా డీఎం మాట్లాడుతూ డిసెంబర్ 17 నుంచి ప్రయానిస్తున్న వారికి కాంప్లెక్స్ ఆవరణలో సిబ్బంది, ప్రయాణీకుల సమక్షంలో డ్రా తీసి విజేతలకు బహుమతులు అందచేశామని తెలిపారు. ఇందులో విజేతలుగా గుమ్మకోట పుష్ప 6304190682, జామికి చెందిన శ్రీదేవి 8985026886, తాటిపూడికి చెందిన. సురేష్ 9100362262, కొట్యాడకి చెందిన ఎమ్. సూర్యనారాయణ 7036177230 గెలుచుకున్నట్టు వివరించారు. ఆర్టీసీ బస్సులలో ప్రయాణించి డిపో అభివృద్ధికి దోహద పడవలసినదిగా డీఎం రమేష్ కోరారు.

మిస్టరీగా మారిన దుబాయ్‌లో యువకుడి మృతి

దుబాయ్‌లో మరణించినట్లు చెబుతున్న బంగారు నాయుడు (ఫైల్)

విశాలాంధ్ర-జామి: దుబాయ్‌లో కూలిపనులు చేసుకునేందుకు వెళ్ళిన జామికి చెందిన కొత్తలి బంగారునాయుడు అనే యువకుని మృతి ఇప్పుడు మిస్టరీగా మారింది. దాదాపు 40 రోజుల క్రితం దుబాయ్ వెళ్ళిన నలుగురు యువకులలో బంగారునాయుడు మృతి చెందినట్లుగా సమాచారం వచ్చిందని, స్థానికంగా వీరిని దుబాయ్ పంపించడంలో అనధికార ఏజెంటుగా ఉన్న మహాలక్ష్మి అనే మహిళ కుటుంబ సభ్యులకు తెలిపింది. అయితే అప్పటి వరకు బంగారునాయుడుతో ఫోన్‌లో మాట్లాడే అతని భార్య ఎర్నమ్మ వెంటనే వారి కాంట్రాక్టు నెంబర్‌కు ఫోన్ చేస్తే పనిచేయడం లేదు. అలాగే మిగిలిన ముగ్గురిని సంప్రదించేందుకు ప్రయత్నించినా ప్రయోజనం లేకపోయింది.

దీంతో అసలు బంగారు నాయుడు మరణించాడా లేదా అనే అనుమానం వ్యక్తమవుతోంది. తన భర్త మృతదేహంను స్వగ్రామానికి రప్పించాలని మరోవైపు అతని భార్య ఎర్నమ్మ అలుపెరగని పోరాటం చేస్తోంది. స్థానిక మాజీ జెడ్‌పిటిసి బండారుపెదబాబు ఇప్పటికే టీడీపీ ఎంపి కింజరాపు రామ్మోహన నాయుడు ని కలిసి సాయం తీసుకుంటున్నారు. బాధితురాలి సహాయం చేసే నిమిత్తం ఇప్పటికే ఎంపి కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖ మంత్రికి లెటర్ రాయడం జరిగింది. అయితే దుబాయ్ నిభందనల మేరకు తమ దేశంలో మరణించిన ఇతర దేశస్థుల వివరాలను ఆయా దేశాలకు తెలియ జేస్తారని, కానీ బంగారునాయుడు మృతిపై ఎటువంటి సమాచారం అందక పోవడమేంటని పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. దుబాయ్‌లో ఉన్న గిలిన ముగ్గురి పరిస్థితి ఎలా ఉందోనని ఆయా కుటుంబాలకు చెందినవారంతా ఆందోళన చెందుతున్నారు. దుబాయ్ నుంచి పక్కా సమాచారం అందితే గానీ ఈమిస్టరీ వీడదని స్థానికులు అంటున్నారు.

మన పరిసరాలను మనమే శుభ్రంగా ఉంచుకోవాలి : వెంకటేష్

విశాలాంధ్ర-చీపురుపల్లి : చీపురుపల్లి లో ఉన్నటివంటి ప్రభుత్వం ఆదర్శ డిగ్రీ కళాశాలలో ఈరోజు పర్యావరణ పరిశుభ్రత కార్యక్రమాన్ని విద్యార్థి సంఘం లీడర్ వేంపడాపు వెంకటేష్ నిర్వహించారు. అనంతరం ఇ కార్యక్రమంలో ఆ కళాశాల తెలుగు పండితులు నాగేశ్వరావు పాల్గున్ని విద్యార్థిలచే చీపురు పట్టి కళాశాల చుట్టూ పరిశుభ్రత చేయడం జరిగింది. ఇ కార్యక్రమం ఉద్దేశించి వెంకటేష్ మాట్లాడుతూ.... మన చుట్టు వున్నా ప్రాంతాలను మనమే దానిని పరిశుభ్రంగా ఉంచుకోవాలని అయన కోరారు. అలాగే మన ఇంటి దగ్గరే కాకుండా మనం రోజు విద్యా నేర్చుకోవడానికి వచ్చిన కళాశాలను కూడా పరిశుభ్రంగా ఉంచాలని ఆయన వివరించారు. ఆలా చెయ్యడం ఎటువంటి రోగం కూడా మనకు దరిచేరవు అలాగే ప్రతి విద్యార్థి మంచి అలవాట్లు సమాకుర్చుకోవాలి అని అక్కడ విద్యార్థిలకు అయన మాటల్లో వినిపించారు. ఇ కార్యక్రమంలో విద్యార్థిలంతా పాల్గొన్నారు.చీపురుపల్లి ప్రభుత్వ ఆదర్శ డిగ్రీ కళాశాలలో ఈ రోజు పర్యావరణ పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా తెలుగు పండితులు నాగేశ్వరరావు గారు మరియు విద్యార్థి సంఘం లీడర్ వెంపడాపు వెంకటేష్ అలాగే తదితర కళాశాలలో ఉన్న విద్యార్దులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది...మన చుట్టూ ప్రక్కల ఉన్న పరిసరాలను శుభ్రం చేసుకోవాలని అలాగే రోగాలు ఎటువంటివి దరిచేరకుండా,మంచి అలవాట్లను సమకూర్చుకోవాలని విద్యార్థి వెంకటేష్ మాటల్లో చెప్పడం జరిగింది.

గురజాడ పాఠశాలలో సావిత్రి భాయ్ పూలే జయంతి వేడుకలు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : సావిత్రి భాయ్ పూలే జయంతి సందర్భంగా స్థానిక గురజాడ పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులతో జయంతి వేడుకలు జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కరస్పాండెంట్ శ్రీమతి ఎం. స్వరూప మాట్లాడుతూ శ్రీమతి సావిత్రి భాయ్ పూలే మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయినని, సంఘ సంస్కర్తని,ఆదర్శ మహిళ అని అన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పూడి శేఖర్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

వెంగల్రాయ్ సాగర్ కుడికాలువ తాలూకా పిల్ల కాలువను సందర్శన

విశాలాంధ్ర-మక్కువ : మండలంలో బుచ్చంపేట పంచాయితీ పరిధిలో ఉన్న వెంగ్రలాయ్ సాగర్ కుడికాలువ తాలూకా పిల్ల కాలువను సందర్శించారు. సాలూరు నియోజకవర్గం జనసేన సమన్వయకర్త గేదెల రిషి వర్ధన్ ఆయన మాట్లాడుతూ చెప్ప బుచ్చింపేట పంచాయతీకి ఆనుకొని ఉన్న కుడి కాలువ తాలూకా పిల్ల కాలువ పూర్తిగా కోతకు గురైందని అందువలన రైతులకు సాగునీరు అందక సుమారు 50 ఎకరాల పంట ఎండిపోయిందని వెల్లడించారు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు మరియు కాలువ తాలూకా మరమ్మత్తు పనులు అధికారులు వెంటనే స్పందించి చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

డిప్యూటీ స్పీకర్ కోలగట్లచే ఆలయ పునః ప్రతిష్ట, శంకుస్థాపన

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : స్థానిక కంటుభుక్త వారి వీధిలో వేంచేసియున్న శ్రీ దాక్షాయిని సమేత కైలాస నాథేశ్వర ఆలయ పునః ప్రతిష్ట, శంకుస్థాపన కార్యక్రమంలో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి పాల్గొన్నారు.పండితులు సాంప్రదాయ రీతిలో ఆయనకు స్వాగతం పలికారు. వేదమంత్రోత్సవాల నడుమ, వేద ఘోష స్మరణతో శాస్త్రక్తంగా నిర్వహించిన శంకుస్థాపన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. 75 ఏళ్ళ క్రితం ఆలయానికి ప్రతిష్ట జరిగి నిర్మాణం కూడా జరిగింది. అయితే ఆలయం శిథిలావస్థకు చేరుకోవడంతో ఆలయ కమిటీ సభ్యులు, దేవాలయ నిర్మాణానికి చొరవ చూపారు. పండితుల సూచనలు మేరకు ఆలయ పునర్నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. అలాగే శంకుస్థాపన మహోత్సవంలో ఆగమ శాస్త్ర ప్రకారం ఋత్విక్కులు సూచించిన మేరకు శంకుస్థాపన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు సోమేష్, వైసిపి నగర అధ్యక్షులు ఆశపు వేణు మాట్లాడుతూ ఎంతో మహిమ గల శ్రీ దాక్షాయిని సమేత కైలాస నాదేశ్వర ఆలయ పునః ప్రతిష్ట జరగడం ఆనందంగా ఉందన్నారు. శంకుస్థాపన కార్యక్రమం డిప్యూటీ స్పీకర్ స్వహస్తాలతో చేపట్టడం మరింత సంతోషాన్ని కలిగిస్తోందన్నారు. గతంలో శ్రీ సతి కైలాసనాథ స్వామి ఆలయంగా అలరారుతుండేదని, ప్రస్తుతం వేద పండితుల సూచనల మేరకు శ్రీ దాక్షాయిని సమేత కైలాసనాదేశ్వర ఆలయంగా నామకరణం చేశామన్నారు. శివుని యొక్క ఆశీస్సులు ప్రతి ఒక్కరికి పైనా మెండుగా ఉండాలని ఆకాంక్షను వ్యక్తం చేశారు. ఆలయం దినదినాభివృద్ధికి భక్తులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ ఆశపు సుజాత తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్యకార్మికుల సమ్మెకి జనసేన పార్టీ నాయకుల మద్దతు

విశాలాంధ్ర-బొబ్బిలి : గత కొన్ని రోజులుగా మున్సిపాలిటీ ఆఫీస్ దగ్గర పారిశుద్ధ్య కార్మికులు సమ్మె చేస్తున్నారు. వారికి మద్దతుగా గురువారం జనసేన పార్టీ రాష్ట్ర కార్యక్రమాల నిర్వహణ కార్యదర్శి బాబు పాలూరు, మండల అధ్యక్షుడు సంచాన గంగాధర్, పల్లెం రాజా, రేవళ్ల కిరణ్ కుమార్, ఎందవ సత్యనారాయణ, ఆబోతుల రాజు, సాయిరాం, వీర మహిళలు అలివేలు, యామిని లు మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు బాబు పాలూరు మాట్లాడుతూ 2019 ఎన్నికల సమయంలో జగన్మోహన్ రెడ్డి ఏవైతే హామీలిచ్చారో, ఆ హామీలని నిలబెట్టుకోవాలని, కరోనా టైంలో సేవలందించిన పారిశుద్ధ్య కార్మికులకు వాళ్ళు అడిగిన డిమాండ్లు-సమాన పనికి సమాన వేతనం, ఔట్సోర్సింగ్లకి పర్మినెంట్ చెయ్యాలి. మీరు అధికారంలోకి రావడం కోసం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలి. బొబ్బిలి మున్సిపాలిటీ పరిధిలో ఎక్కడికక్కడ చెత్త పేరుకుపోయి పట్టణ ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని . ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు మరియు ప్రభుత్వం తక్షణమే చర్చలు జరిపి, వాళ్ల డిమాండ్లను నెరవేర్చాలని కోరారు. అంగన్వాడీలు, ఆశావర్కర్లు సమ్మెలో ఉన్నప్పుడు సచివాలయం ఉద్యోగస్తులతో తాళాలు పగలకొట్టించి పని చేయించారు, మరిఇప్పుడు మున్సిపాల్ కార్మికులు సమ్మె లో కూర్చుంటే,ఎవరితో విధులు నిర్వహిస్తారని ప్రశ్నించారు.

విశ్వసనీయతకు మారుపేరు జగన్మోహనరెడ్డి : ఎమ్మెల్యే బడ్డుకొండ



విశాలాంధ్ర-భోగాపురం: రానున్న ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి ఓడిపోతే రాష్ట్రంలో ఉన్న ప్రతి పేద వాడు ఓడిపో యిన ట్టేనని నెల్లిమర్ల శాసనసభ్యుడు బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో గురువారం వైయస్సార్ పెన్షన్ కానుకను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో సుమారు 8500 పింఛను దారులకు ప్రతీ నెల 2 కోట్ల 9 లక్షలు అందిస్తున్నట్లు తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారంగా 3 వేల పెన్షన్ను అందించిన ఘనత జగన్మో హన్ రెడ్డి దేనన్నారు. అలాగే అమ్మ ఒడి, జగనన్న వసతి, విద్యా దీవనలు, డ్వాక్రా మహిళలకు సున్నా వడ్డీ రుణాలు, రైతులకు ఉచిత పంటల భీమా, రైతు భరోసా, వైయస్సార్ కాపు నేస్తం, మత్స్యకారులకు మత్స్యకార భరోసా ఇలా చాలా పథకాలు అందించి ప్రజల జీవన ప్రమాణాల్ని పెంచారని అన్నారు. పార్టీలకు అతీతంగా గడప వద్దకే సంక్షేమ పథకాలను అందించారన్నారు. రానున్న ఎన్నికల్లో పచ్చ నాయకులు వచ్చి అమలుకాని హామీలు ఇచ్చి మాయ చేస్తారని వారి మాట నమ్మొద్దు అన్నారు. తెలంగాణాలో కెసిఆర్ ఓడిపోయాడు, ఇక్కడ జగన్ ఓడిపోతాడు అని పచ్చ నాయకులు పుకార్లు సృష్టిస్తున్నారని, గెలిచే సత్తా లేనివారే ఇలాంటి బాకాలు ఊదుతారని ఎద్దేవా చేసారు. ఫ్యాన్ గుర్తుపై ఓటువేసి రెండవసారి కూడా జగన్ మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేయాలని అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ ఉప్పాడ అనూష రెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ ఉప్పాడ సూర్యనారాయణ రెడ్డి, రాష్ట్ర హౌసింగ్ డైరెక్టర్ శివారెడ్డి, స్థానిక నాయకులు పడాల భాను ప్రకాష్, కొమ్మూరుసుభాషణరావు,పడాల శ్రీనివాసరావు, సుందర హరీష్, గృహ సారథులు, కార్యకర్తలు, వాలంటీర్లు పాల్గొన్నారు.

వైభవంగా లక్ష్మీ నృసింహస్వామికి సహస్ర దీపాలంకరణ

విశాలాంధ్ర-జామి: మండలంలోని కుమరాం కళ్యాణ్‌నగర్‌లో ఉన్న శ్రీఐశ్వర్య లక్ష్మీనృసింహస్వామి ఆలయంలో ధనుర్మాస సేవా కార్యక్రమాలలో భాగంగా గురువారం సహస్ర దీపాలంకరణ కార్యక్రమాన్ని అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ఆలయ చైర్మన్ జివిఎస్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పిన్నింటి ఆదిలక్ష్మి, మండల వైసీపీ యువజన విభాగ అధ్యక్షుడు పిన్నింటి రవికుమార్ దంపతులుచే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు లక్ష్మీ వర ప్రసాద్ వేదమంత్రో చ్చరణ నడుమ పూజాకార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. అధిక సంఖ్యలో వచ్చిన భక్తుల స్వామి వారిని సేవించి తీర్థ ప్రసాదాలను స్వీకరించి తరలించారు.

పోలింగ్ బూత్‌లను పరిశీలించిన డీఎస్పీ గోవిందరావు

విశాలాంధ్ర-పూసపాటిరేగ: రెల్లివలస గ్రామంలో పోలింగ్ బూత్‌లను డీ ఎస్పీ గోవిందరావు గురువారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పూసపాటిరేగ మండల టీడీపీ పార్టీ అధ్యక్షులు మహంతి శంకరరావు పంచాయతీ మెంబెర్ చింతపల్లి శ్రీను. పూసపాటిరేగ ఎస్.ఐ బాలకృష్ణ, పోలీస్ సిబ్బంది, బిఎల్ఓలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

సీతంలో ప్రీ-స్ట్రెస్డ్ సిమెంట్ కాంక్రీటు నిర్మాణంపై సెషన్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : స్థానిక గాజులరేగ పరిధి లో గల సీతం ఇంజినీరింగ్ కళాశాల లో సివిల్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ప్రీ-స్ట్రెస్డ్ సిమెంట్ కాంక్రీటు రూపకల్పన మరియు నిర్మాణం పై అవగాహన నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జపాన్ కు చెందిన రామ్ తేజ్ టెక్నాలజీస్ క్రాప్ మరియు సోఆరి డిజైన్ కంపెనీ, టెక్నికల్ డైరెక్టర్ డా.శశిపల్లి వి.ఎస్. రావు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఆయన విద్యార్థులకు ప్రీ-కాస్ట్ కాంక్రీట్ నిర్మాణాల సంక్లిష్టతలను, తాజా డిజైన్ సూత్రాలు మరియు నిర్మాణ పద్ధతులను విపులంగా వివరించారు.సీతం డైరెక్టర్ డా.మజ్జి శశిభూషణరావు విద్యార్థులను ఉద్దేశిస్తూ, సౌందర్యాన్ని కార్యాచరణతో, సుస్థిరతను సమర్థతతో మిళితం చేసి, మానవ ప్రగతికి నిదర్శనంగా నిలిచే నిర్మాణాలను రూపొందించడంలో నిబద్ధతను అలవరుచుకోవాలి విద్యార్థులకు సూచించారు. సీతం ప్రిన్సిపాల్గా. డి. వి. రామమూర్తి, "ప్రీ-స్ట్రెస్డ్ సిమెంట్ కాంక్రీటు మన నగరాలను అందంగా తయారు చేయడానికి , ఆర్కిటెక్ట్‌లు మరియు డిజైనర్లు మరింత స్థితిస్థాపకంగా, స్థిరంగా దృశ్యపరంగా అద్భుతమైన నిర్మాణాత్మక వాతావరణం వైపు అడుగులు వేయిస్తుందని, విద్యార్థులు అందుకు అనుగుణంగా రూపుదిద్దుకునేందుకు ఇటువంటి కార్యక్రమాలు మార్గదర్శకం అని తెలియజేశారు. ఇటువంటి కార్యక్రమాన్ని నిర్వహించినందుకు సివిల్ విభాగాన్ని అభినందించారు.ఈ కార్యక్రమంలో సివిల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి డా. జి. రవికిషోర్, సివిల్ విభాగం అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అంధ విద్యార్థుల ఆరాధ్య దైవం లూయీ



విశాలాంధ్ర-నెల్లిమర్ల: లూయీ బ్రెయిల్ అంధ విద్యార్థుల ఆరాధ్య దైవమని ఎంఈఓ ఉపాధ్యాయుల సూర్యనారాయణ మూర్తి అన్నారు. పట్టణంలోని భవిత కేంద్రంలో లూయీ బ్రెయిల్ జయంతి వేడుకలను గురువారం నిర్వహించారు. బ్రెయిల్ చిత్రపటానికి ఎంఈఓ పూలమాల వేసి నివాళులర్పించారు. విద్యార్థుల సమక్షంలో కేకు కట్ చేశారు. అంధ విద్యార్థుల విద్యాభ్యాసానికి లూయీ బ్రెయిల్ చేసిన కృషి ఎనలేనిదని కొనియాడారు. ప్రపంచమంతా బ్రెయిలీ లిపినే ఇప్పటికీ ఉపయోగిస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఐఈఆర్టీలు అప్పలనాయుడు, పురుషోత్తంనాయుడు, సహాయకురాలు అనసూయ, విద్యార్థులు పాల్గొన్నారు.

జేఎస్ కంటి వైద్య శిబిరాలలో 2,766 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు

విశాలాంధ్ర-డెంకాడ : జగనన్న ఆరోగ్య సురక్ష పాఠశాల విద్యార్థుల కంటి పరీక్షలలో భాగంగా డెంకాడ మండలంలో ఉన్న అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలు,మోడల్ స్కూల్స్ మరియు కేజీబీవీ లలో గత నెలలో నిర్వహించిన ప్రత్యేక జేఏఎస్ కంటి వైద్య శిబిరాలలో సుమారు 2,766 మంది విద్యార్థులను పరీక్షించి,వారిలో దృష్టి లోపంతో ఉన్న 167 మంది విద్యార్థులను గుర్తించడం జరిగింది. విజయనగరం జిల్లా అంధత్వ నివారణ సంఘ వారి సహకారంతో వారందరికీ ఉచితంగా కళ్ళజోళ్ళు అందించడం జరిగింది.అందులో భాగంగా గురువారం డెంకాడ కేజీబీవీ పాఠశాలలో 42 మంది విద్యార్థినులకు కళ్ళజోళ్ళు ఉచితంగా అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కంటి వైద్య శిబిరాల అప్తాల్మిక్ ఆఫీసర్ మజ్జి గణపతి రావు,మోపా ద పీహెచ్సీ ఆరోగ్య విస్తరణాధికారి సత్యనారాయణ, ఆరోగ్య పర్యవేక్షకులు .సూరిబాబు, ప్రిన్సిపాల్ భవాని పాల్గొన్నారు.

అంగన్వాడీ లు మోకాళ్ళ పై నిల్చుని నిరసనలు..

విశాలాంధ్ర-కురుపాం: అంగన్వాడీ దీర్ఘకాలిక సమస్యలు పై గత 22రోజులు గా రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్న నిరసనలు లో భాగంగా గురువారం దీక్షాశిభిరంలో మోకాళ్ళ పై నిలబడి రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరి ని వ్యతిరేకిస్తూ నినాదాలు చేశారు. వీరికి యుటిఎఫ్ మన్యం జిల్లా అధ్యక్షుడు సంఘీభావం తెలిపారు. అంగన్వాడీ సమస్యలు పై చేస్తున్న పోరాటానికి యుటిఎఫ్ సంపూర్ణ మద్దతు ఇస్తామని ప్రకటించారు. నాలుగు వారాలు గా సేవలు స్థంభింపచేసి నిరసనలు చేపడుతున్న రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం మొండి వైఖరి కి నిదర్శనం అన్నారు. ఈకార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షుడు సరళకుమారి ,కురుపాం ప్రోజెక్టు కార్యదర్శి సరోజ ,నాయకులు మీనాక్షి ,రాగిణి ,క్రిష్ణ వేణి ,వెంకట రత్నం, సులోచన తదితరులు పాల్గొన్నారు.

6న పూసపాటిరేగ ఎంఎంసి చైర్ పర్సన్ ప్రమాణ స్వీకారం

విశాలాంధ్ర-నెల్లిమర్ల: పూసపాటిరేగ వ్యవసాయ మార్కెట్ కమిటీ(ఏఎంసీ) చైర్ పర్సన్ గా ఈ నెల 6వ తేదీన ప్రమాణ స్వీకారం చేస్తున్నట్లు నెల్లిమర్ల మేజర్ పంచాయతీ మాజీ సర్పంచి చిక్కాల అరుణకుమారి, మండల మాజీ వైస్ ఎంపీపీ, వైసీపీ పట్టణశాఖ అధ్యక్షుడు చిక్కాల సాంబశివరావు తెలిపారు. నెల్లిమర్లలోని స్వగృహంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. నెల్లిమర్ల పట్టణం నుంచి పూసపాటిరేగకు వంద కార్లు, 300 బైక్ లతో ర్యాలీగా ప్రమాణ స్వీకారానికి ఆ రోజు బయలుదేరి వెళ్తామని చెప్పారు. పూసపాటిరేగ ఏఎంసీ కార్యాలయంలో ఉదయం 10 గంటలకు ప్రమాణ స్వీకారం చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు, ఎమ్మెల్సీ డాక్టర్ పెనుమత్స సురేష్ బాబు పాల్గొంటారని అరుణకుమారి, సాంబశివరావు తెలిపారు. అభిమానులు పెద్ద ఎత్తున కార్యక్రమంలో పాల్గొని, జయప్రదం చేయాలని వారు సూచించారు. సమావేశంలో 11వ వార్డు కౌన్సిలర్ చిక్కాల సంతోష్ కుమార్, సచివాలయ జేసీఎస్ కన్వీనర్ మజ్జి గణేష్, వైసీపీ నెల్లిమర్ల నగర పంచాయతీ యువజన విభాగం అధ్యక్షుడు కారుకొండ హరీష్, చిక్కాల లోకేష్, జె గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

రేషన్ పంపిణీ సక్రమంగా జరగాలి..

విశాలాంధ్ర-కొమరాడ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు అందించే రేషన్ పంపిణీ సక్రమంగా జరగాలని జెసి గోవింద్ అన్నారు. గురువారం గుమడ గ్రామంలో రేషన్ పంపిణీ ప్రక్రియను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండీయూ వాహనం ద్వారా లబ్ధిదారులకు ఏ వస్తువులు పంపిణీ చేస్తున్న నాని అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారులకు అవసరమైన నిత్యావసర వస్తువులు పంపిణీ చేసేందుకు చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు.

పారిశుధ్య కార్మికులలకు యూనిఫార్మ్స్ వితరణగా అందించిన స్నేహా సంస్థ

విశాలాంధ్ర-శృంగవరపుకోట : శృంగవరపుకోట గ్రామంలో సేవలందిస్తున్న 70 మంది పారిశుధ్య కార్మికులకు స్నేహ స్వచ్ఛంద సేవా సంస్థ వారు 48 వేల రూపాయలు విలువచేసే యూనిఫారాలను స్నేహా సంస్థ అధ్యక్షులు ఏఎస్ వెంకట్రావు, కార్యదర్శి మంథా సుబ్బారావు, ఉపాధ్యక్షులు బుగత వెంకటేశ్వరరావుల సమక్షంలో స్థానిక పంచాయతీ కార్యాలయం ఆవరణలో కార్మికులకు గురువారం పంపిణీ చేశారు. స్నేహా సంస్థ సభ్యుల సేవా దృక్పధాన్ని కార్మికులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ ఎన్ మూర్తి, వి. శ్రీరామమూర్తి, వి.ప్రసాద్, డాక్టర్ యం .వేణు, యం.రామకృష్ణ, కె.శ్రీను, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ పొట్నూరు శ్రీరాములు, ఎంబీఎస్ ప్రసాద్, ప్రవీణ్, వి.రాము, పి.దేముడులు పాల్గొన్నారు.

చంద్రబాబు ను కలిసిన పువ్వుల లావణ్య

విశాలాంధ్ర-కురుపాం: తెలుగుదేశం పార్టి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ను ఎమ్మెల్యే టిక్కెట్ ఆశావహులు లో ఒకరైన పువ్వుల లావణ్య ఎన్టీఆర్ భవన్ లో కలిశారు. గురువారం ఎన్టీఆర్ భవన్ లో జరుగుతున్న బిసి గర్జన లో కలసి పూర్తి బయోడేటా అందజేసి కుటుంబ నేపథ్యం వివరించారు. తనకు అవకాశం ఇస్తే గెలుపు అవకాశాల సాధ్యాసాధ్యాలు వివరించారు. బయోడేటా పరిశీలిస్తామని చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారని లావణ్య తెలిపారు .

22న ప్రధానమంత్రి చేతుల మీదుగా అయోధ్యలో శ్రీరాముని విగ్రహ ప్రతిష్ట

విశాలాంధ్ర-శృంగవరపుకోట: ఈనెల 22వ తేదీన భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చే జరగనున్న ఈ కార్యక్రమానికి ప్రపంచంలో ఉన్న శ్రీరామ భక్తులందరికీ అయోధ్యలోని బాల శ్రీరాముని స్పర్శతో తయారుచేసిన అక్షింతలు, ఆలయ ప్రతిమ, ఆహ్వాన పత్రికతో పాటు ప్రసాదము ఇచ్చి ఆహ్వానం పలకడంలో భాగంగా ఎస్.కోట పట్టణంలో బీజేపీ నేత డి.సూర్యారావు నేతృత్వంలో గురువారం స్థానిక శ్రీనివాస కాలనీ నుండి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ భక్తులు పాల్గొన్నారు.

మహిళా సాధికారిత బిజెపితోనే సాధ్యం

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: మహిళా సాధికారిత బిజెపితోనే సాధ్యమని పార్వతీపురం నియోజకవర్గ కన్వీనర్ సోంఢి సంజీవి అన్నారు. పార్వతీపురం మన్యం జిల్లా అధ్యక్షులు ద్వారపు రెడ్డి శ్రీనివాసరావు సూచన మేరకు నియోజకవర్గంలో బూత్ కమిటీలు వేసే కార్యక్రమంలో భాగంగా గురువారం సీతానగరం మండలంలో కొత్తూరు, పార్వతీపురం మండలంలో పెద్ద బండపల్లి, బందులుప్పి, వీరభద్రపురం మొదలు గ్రామాలలో పర్యటించి బూత్ కమిటీలు వేస్తూ,భారత ప్రధానిశ్రీ నరేంద్ర మోడీ ప్రజల సంక్షేమం కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు గురించి ప్రజలకు వివరించారు. భారతీయ జనతా పార్టీని అభివృద్ధి పరచి, మహిళా సాధికారిక త కు, పేదరిక నిర్మూలతకు, సత్ సాంప్రదాయాలకు, ముఖ్యంగా పార్వతీపురం నియోజకవర్గంలో బిజెపి పార్టీ అభివృద్ధికి తమ వంతు కృషిని అందించవలసిందిగా సంజీవ్ మాస్టారు ప్రజలను అభ్యర్థించారు.కార్యక్రమంలో ఇస్తారకు భూపతి రావు గారు పాల్గొన్నారు.

ఉసిరి లో బాబు ష్యురిటి భవిష్యత్తుకు గ్యారెంటీ

విశాలాంధ్ర-శృంగవరపుకోట : శృంగవరపుకోట మండలం ఉసిరి గ్రామం, బూత్ నెంబర్ 51లో బూత్ ఇంచార్జి గొల్లు అప్పారావు ఆధ్వర్యంలో గురువారం రాత్రి నిర్వహించిన బాబు ష్యురీటి భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో శృంగవరపు కోట నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జ్ కోళ్ల లలిత కుమారి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం బాబు ష్యురీటి భవిష్యత్తుకు గ్యారెంటీ భాగంగా ఇంటింటికి వెళ్లి రిజిస్ట్రేషన్ చేస్తూ, కరపత్రాల పంపణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే లలితకుమారి మాట్లాడుతూ టీడీపీ అధికారంలోకి వస్తే ఆడబిడ్డ నిధి కింద 18 సంవత్సరాలు దాటిన ప్రతి మహిళకు నెలకు 1500, తల్లికి వందనం పథకం క్రింద ప్రతి ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతుంటే అంత మందికి ఏడాదికి 15వేలను ఖాతాల్లో జమ చేస్తారన్నారు. దీపం పథకం కింద ప్రతి కుటుంబానికి ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితం, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామన్నారు కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు జి.ఎస్.నాయుడు,మాజీ ఎంపీపీ రెడ్డి వెంకన్న,బూత్ ఇంచార్జి గొల్లు అప్పారావ్,గొల్లు రమణ, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు ఉసిరి గ్రామ పెద్దలు,జనసైనికులు, యువత, మహిళలు పాల్గొన్నారు.

ప్రభుత్వం పంపించిన నోటీసులను దగ్ధం చేసిన అంగన్వాడీ వర్కర్లు..

రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు

విశాలాంధ్ర-శృంగవరపుకోట : రాష్ట్ర ప్రభుత్వం విధుల్లో చేరాలని పంపించిన నోటీసులను అంగన్వాడీ వర్కర్లు గురువారం స్థానిక ఐసీడీఎస్ కార్యాలయం ఎదురుగా దగ్ధం చేశారు. రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు జిల్లా కార్యదర్శి మద్దిల రమణ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న లక్షలాదిమంది అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు, మినీ వర్కర్స్ వేతనాలు, గ్రాడ్యుటి తదితర సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. 24 రోజులుగా అంగన్వాడీలు చేస్తున్న ఈ సమ్మెకు కార్మిక, ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీలు, అభ్యుదయ వాదులు, సామాజిక సంఘాలు మద్దతు ఇవ్వాలని కోరారు. నాలుగు సంవత్సరాలుగా ప్రభుత్వానికి వినతులు ఇచ్చినప్పటికీ సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. సమస్యలు పరిష్కరిస్తామన్న మంత్రులు, ఇతర అధికారులు హామీలు నెరవేర్చలేదని, అధికారులతో చర్చల్లో చిన్న చితకా సమస్యల్లో కొన్ని పరిష్కారం అయినప్పటికీ ప్రధాన సమస్యలను మాత్రం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. విజయనగరం జిల్లాలో ఉన్న 2470 మంది అంగన్వాడీలు రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు నిన్న కలెక్టరేట్ ముట్టడి పెట్టాం. అయినప్పటికీ ప్రభుత్వంలో ఎటువంటి చలనం లేకపోవడాన్ని తప్పుబట్టారు. ప్రభుత్వం సమస్యను సామరస్యంగా పరిష్కరించకుండా జటిలం చేయడం సరికాదన్నారు. వైఖరి ఇలాగే ఉంటే తర్వాత జరగబోయే పరిణామాలకు పూర్తి బాధ్యత ప్రభుత్వమే వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అంగన్వాడి ముఖ్య నాయకులతో చర్చించి సమస్యలు పరిష్కరిస్తారని రాష్ట్ర ప్రభుత్వానికి వామపక్ష అనుబంధ సంఘాలుగా, సిఐటియుగా సూచిస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జిల్లా అధికారులతో ఐదవ తేదీ లోపు అంగన్వాడీలు తమ విధులకు హాజరు కాకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని నోటీసులు పంపడం ఈ ప్రభుత్వ దుర్మార్గపు విధానాలకు నిదర్శనమని తెలిపారు. గతంలో చంద్రబాబునాయుడు ఇలానే అంగన్వాడీలతో పెట్టుకున్నారనీ అందుకనే ఈరోజు అధికారంలో లేకుండా పోయారని.. ఇదే పరిస్థితి జగన్మోహన్ రెడ్డి కావాలని కోరుకున్నట్లుగా ఉందన్నారు. ఎన్నికల ముందు వివాదాలు కాదు అంగన్వాడీలతో కాంప్రమైజ్ అయ్యి కనీస వేతనాలు 26,000 వేల రూపాయలు ఇవ్వాలని, 2022 ఏప్రిల్ 25 న సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు మేరకు గ్రాడ్యుటి ఐ దు ం లక్షలరూపాయలు అమలు చేయాలి, తెలంగాణ కన్నా అదనపు వేతనాలు ఇస్తానన్న హామీని అమలు చేయాలి, వి ఎ ష్ ఈ ఎ న్ ఐ అమ లు చేయాలి, వర్క ర్లకు వయోపరిమితి పెంచాలి అన్ని రకాల యాప్స్ వర్క్ తగ్గించి ఒకే యాప్ గా మార్చాలి ఎఫ్ ఆర్ ఎస్ రద్దు చేయాలి మినీ వర్కర్లను మెయిన్ వర్కర్లుగా గుర్తించి మెయిన్ వర్కర్లకు ఇస్తున్న వేతనం మినీలకు ఇవ్వాలి కేంద్ర ప్రభుత్వం శిశు సంక్షేమ శాఖకు బడ్జెట్ ఎక్కువ కేటాయించి నాణ్యమైన సరుకులు అందించాలి, సెంటర్లకు వంట గ్యాస్ ప్రభుత్వమే సరఫరా చేయాలి, 2017 నుంచి నేటి వరకు ఉన్న డి ఏ బకాయి బిల్లులు వెంటనే మంజూరు చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి రమణ కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటీయు అనుబంధ సంఘ అంగన్వాడీ ప్రొజెక్ట్ లీడర్స్ డి శ్యామల, డి జయలక్ష్మి, ఏఐటీయూసీ అనుబంధ సంఘ అంగన్వాడీ లీడర్స్ వి మాణిక్యం, కే సుశీల తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు మేలు జరగాలన్నదే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ధ్యేయం : డిప్యూటీ స్పీకర్ కోలగట్ల

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : ప్రజలకు మేలు జరగాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ధ్యేయమని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి అన్నారు. అందుకు తగ్గట్టుగానే ఇచ్చిన మాట ప్రకారం వృద్ధులకు, వితంతువులకు మూడు వేల రూపాయల పింఛన్ ను అందజేస్తున్నారని పేర్కొన్నారు. పెరిగిన వృద్ధాప్య పింఛన్లను గురువారం స్థానిక జొన్న గుడ్డిలో 26, 27 డివిజన్లకు సంబంధించిన పేదలకు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సమావేశంలో టిపిఆర్ఓ సింహాచలం ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపించారు. పేద వర్గాలకు జగన్ మోహన్ రెడ్డి చేస్తున్న సహాయాన్ని ఈ సందేశం ద్వారా తెలియజేశారు. అనంతరం డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన ప్రకారం మూడు వేల రూపాయలు పింఛన్లను అందిస్తున్నట్లు వెల్లడించారు. ఎటువంటి భేదం లేకుండా, రాజకీయాల కతీతంగా ప్రభుత్వ పథకాలను నేరుగా అందించడమే జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో పింఛన్ పొందాలంటే వేరొక పించిన్ దారుడు మరణిస్తే గాని అది సాధ్యపడేది కాదని అన్నారు. కానీ అర్హత ఉంటే నేరుగా ఇంటి వద్దకే ఒకటో తేదీ కల్లా పింఛన్లు అందిస్తున్న ఘనత దేశంలో జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు.మేయర్ విజయలక్ష్మి మాట్లాడుతూ కష్టకాలంలో ఆదుకున్న వారే నిజమైన నాయకులని అన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా నేరుగా వాలంటీర్లు పింఛన్ మొత్తాన్ని ఒక్క రూపాయి లంచం తీసుకోకుండా వృద్ధులకు అందిస్తున్నారంటే ఆ ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ ఆర్ శ్రీరాములనాయుడు, సహాయ కమిషనర్ ప్రసాదరావు, వైసీపీ నగర అధ్యక్షుడు ఆశపు వేణు, రాష్ట్ర పరిశ్రమల అభివృద్ధి మండల డైరెక్టర్ బంగారు నాయుడు, జోనల్ ఇన్చార్జి రెడ్డి గురుమూర్తి, స్థానిక కార్పొరేటర్ దుప్పాడ సునీత, ఎవర్ణ కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఆలోచన పేదోడి బాగు...చంద్రబాబు పెత్తందార్ల బాగు

ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి

విశాలాంధ్ర-కురుపాం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రంలో ప్రతి ఒక్క పేదలకు ఆర్థిక న్యాయం చేయాలని, అభివృద్ధి చెందాలని ఆలోచిస్తే... ప్రతిపక్ష నేత ,తెలుగు దేశం పార్టి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు మాత్రం పెత్తందార్లంతా అభివృద్ధి చెందేలా పనిచేసారని విమర్శించారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో వైఎస్సార్ పింఛన్ కానుకగా ఈనెల నుంచి మూడు వేల రూపాయలు అందించే కార్యక్రమం లాంచనంగా ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే పుష్పశ్రీవాణి మాట్లాడుతూ గతంలో పింఛన్లు మంజూరు కోసం తెలుగుదేశం పార్టీలో నాయకులు, జన్మభూమి కమిటీ ల చుట్టూ ప్రదక్షిణలు చేసీ పార్టీ వారిగా గుర్తింపు ఉంటేనే ప్రభుత్వ పింఛన్లు కు అర్హులు గా పరిగణనలోకి తీసుకోవడం జరిగేదనీ...గత ఐదేళ్ల గా ఏరాజకీయ పార్టీ నాయకులు సిఫార్సు లేకుండా నేరుగా సచివాలయంలో ధరఖాస్తు చేసుకుని అర్హులైన వారందరికీ రాష్ట్ర ప్రభుత్వం పింఛన్లు మంజూరు చేయడం... ఒకటో తేదీన ఉదయం వాలంటీర్లు తలుపు తట్టి పింఛన్లు అందజేస్తున్నారని అన్నారు. అంతే కాకుండా ఎలాంటి వత్తిడి లేకుండా వివిధ రకాల సంక్షేమ పథకాలు నేరుగా లబ్ధిదారులకు ఖాతాలో బటన్ నొక్కి జమ చేస్తున్న ఏకైక పేదలు పక్షపాతి జగన్మోహన్ రెడ్డి అన్నారు. గతంలో ఇచ్చిన హామీలు ప్రకారం దశలవారీగా రెండు వేల నుంచి మూడు వేల రూపాయలు ఈనెల నుంచి బట్వాడా జరుగుతుందని తెలిపారు. కురుపాం నియోజకవర్గంలో ఐదుమండలాల లో వివిధ రకాల పింఛన్లు సుమారు 44వేల పింఛన్లు పంపిణీ జరుగుతుందని ఒక్క కురుపాం మండలం లో ఏడు వేల పైగా పింఛన్లు అర్హులైన వారందరికీ ప్రతీనెల అందిస్తున్న ఘనత వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం దేఅన్నారు.ఐదేళ్లు గా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ,రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఆర్థిక అభివృద్ధి చెందిన ప్రతీఒక్కరూ తమ సానుభూతిని ఓట్లు వేసి అఖండ విజయం అందించి జగనన్న ను మళ్లీ ముఖ్యమంత్రి ని చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో డి ఆర్ డి ఎ పిడి. పి.కిరణ్ కుమార్ ,ఎంపీడీవో ఎస్. అప్పారావు ,ఎంపీపీ శెట్టి పద్మావతి ,జడ్పీటీసీ సుజాత ,సర్పంచ్ సుజాత ,జడ్పీ కోఆప్షన్ మెంబర్ షేక్ నిషార్ ,మండల కన్వీనర్ ఐ.గౌరీశంకర్ ,ఎంపీటీసీలు బంగారు నాయుడు, స్వామి ,సంతోషి ,వైస్ ఎంపీపీ రంగారావు, అన్నాజీరావు ,వెలుగు ఏపిఎం ఈ.వి.కిషోర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రైతు పండించిన ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేస్తాం

విశాలాంధ్ర-కొమరాడ: జె సి ఆర్ గోవిందరావు పండించిన ప్రతి గింజను రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేస్తాదని ఏ ఒక్క రైతు ఆందోళన పడవద్దని గురువారం కొమరాడ మండలం కోటిపాము వద్ద రైస్ మిల్లును ఆయన పరిశీలించారు ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఆర్ గోవిందరావు మాట్లాడుతూ ముందుగా రైస్ మిల్లులో ఉన్న స్టాక్ వివరాల రికార్డులను పరిశీలించారు. మండలంలో ఇప్పటివరకు ధాన్యం కొనుగోలు ఎంత మేరకు కొనుగోలు జరిగాయని అనే వివరాలు అధికారులు అడిగి తెలుసుకున్నారు. రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసినప్పుడు రైతులకు ఇబ్బందులు లేకుండా సక్రమంగా కొనుగోలు జరగాలని . కొనుగోలు ధాన్యం కొన్నప్పుడు రైతులకు ఇబ్బందులు లేకుండా చూడవలసిన బాధ్యత ఉన్నంత అధికారులపై ఉందని ధాన్యం కొనుగోలు జరిగినప్పుడు రైతులకు ఎటువంటి సమస్యలు వస్తే తక్షణమే అధికారులు దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి చర్యలు చేపడతామని తెలిపారు. దాన్ని కొనుగోలు ఇటువంటి అవకతవకలు జరిగినట్లు నిర్ధారణ అయితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దాన్ని కొనుగోలు ఇటువంటి ఇబ్బందుల్లో ఉన్న రైతులు అధికారులు దృష్టిలో పెట్టి పరిష్కారానికి చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. దాన్ని కొనుగోలు కు సంబంధించి ధాన్యం తరలించే వాహనాలకు తప్పనిసరిగా జిపిఎస్ లో పెట్టి రవాణా చేస్తున్నట్లు తెలిపారు. రైతులకు ఇబ్బందులు లేకుండా దాన్యం కొనుగోలు ప్రక్రియ సమాద్వంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. ఇప్పటివరకు రైతు వద్ద ఉన్న ప్రతి దాండిపి గింజను కొనుగోలు చేసేందుకు నివేదికలు అన్ని సిద్ధం చేసినట్లు తెలిపారు. ఈ పరిశీలనలో తహసిల్దార్ భుజంగరావు సేల్స్ డిటి రామారావు రెవిన్యూస్ సిబ్బంది ఉన్నారు.

ఒక్క చాన్స్ అని మోసం చేసిన జగన్ రెడ్డి ప్రభుత్వాన్ని ఇంటికి పంపాలి

- భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గొంప క్రిష్ణ

విశాలాంధ్ర-శృంగవరపుకోట : ఒక్క చాన్స్ అని మోసం చేసిన సీఎం జగన్ రెడ్డి ప్రభుత్వాన్ని ఇంటికి పంపాలని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గొంప క్రిష్ణ పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు "బాబు షూరిటీ- భవిష్యత్తుకు గ్యారెంటీ" కార్యక్రమాన్ని గురువారం రాత్రి శృంగవరపుకోట పట్టణంలోని చిన్నవేమల వీధి, గౌరీశంకర్ కాలనీలో విశాఖ పార్లమెంట్ ఉపాధ్యక్షుడు రాయవరపు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యమక్రమానికి ముఖ్య అతిధిగా శృంగవరపుకోట నియోజకవర్గం తెలుగుదేశం యువనేత, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గొంప క్రిష్ణ హాజరయ్యారు. అనంతరం గొంప క్రిష్ణ ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను పంపిణీ చేసి జగన్ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించారు. మినీ మేనిఫెస్టోతో మహిళలకు అనేక సంక్షేమ పథకాలు అందుతాయని గొంప క్రిష్ణ స్పష్టం చేశారు. అనంతరం గొంప స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఒక్క ఛాన్స్ ఇవ్వండి సుపరిపాలన ఎలా ఉంటుందో చూపిస్తానని జగన్ ఎన్నికల సమయంలో ప్రజలకు చెప్పిన మాటని, ఆ మాటను పక్కన పెడితే జగన్ ప్రభుత్వం తీసుకుంటున్న వింత నిర్ణయాలు, అమలు చేస్తున్న పథకాల తీరు, పాలనా విధానం చూస్తుంటే రాష్ట్రంలో ఎవరూ బతకలేని పరిస్థితులు నెలకొన్నాయని, ఒక్క ఛాన్స్ ఇచ్చినందుకు మోసం చేశాడని క్రిష్ణ మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో రాయవరపు చంద్రశేఖర్ (విశాఖ పార్లమెంట్ అధ్యక్షులు), జుత్తాడ రామసత్యం (శృంగవరపుకోట మండల పార్టీ సెక్రటరీ), ఆడారి రమేష్ (ఎస్.కోట టౌన్ చీఫ్ సెక్రటరీ), మాదిబోయిన మంగరాజు(ఎస్.కోట టౌన్ టీడీపీ పార్టీ ఉపాధ్యక్షులు), గనివాడ సన్యాసినాయుడు (వినాయకపల్లి సర్పంచ్), మండా త్రినాధ్ (మామిడిపల్లి పార్టీ ప్రెసిడెంట్), శృంగవరపుకోట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, టీడీపీ సీనియర్ నాయుకులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీను

విశాలాంధ్ర-వంగర : ప్రజా సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు అందించటమే ఈ ప్రభుత్వం ప్రధాన ఉద్దేశ్యమని జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) అన్నారు. గురువారం నాడు మండల కేంద్రం వంగర లో వై ఎస్ ఆర్ పెంచిన పింఛనల అందజేతకార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఇందులోపింఛినులు అందజేసిన అనంతరం ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ రాష్ట్రం ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రజాసంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా సిఎం జగన్మోహనరెడ్డి పాలనను కొనసాగిస్తున్నారని అన్నారు.దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ రాజశేఖర్ రెడ్డి గారి ఆశయాలకు అనుగుణంగా జగన్మోహన్ రెడ్డి గారు పరిపాలన సాగిస్తున్నారని పేద బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ పథకాల ద్వారా ఆర్థికంగా చేయవతను అందిస్తున్నారని అన్నారు. బిగత ప్రభుత్వం అందిస్తున్న వెయ్యి రూపాయల పెన్షన్ను తన పాదయాత్రలో 2000 రూపాయలు చేస్తానని తదుపరి మూడు వేల రూపాయల వరకు పెంచుకుంటూ పోతానని జగన్మోహన్ రెడ్డి గారి హామీ ఇచ్చిన నేపథ్యంలో ఎన్నికలకు రెండు నెలల ముందు చంద్రబాబునాయుడు ప్రజలను మోసం చేసేందుకు 2,000 పెన్షన్ పెంచారని ప్రజలందరూ దాన్ని గమనించాలని జగన్మోహన్ రెడ్డి అధికారం చేపట్టిన వెంటనే దశలవారీగా పెంచుకుంటూ నేడు దాన్ని 3000 రూపాయలకు చేసే తన పాదయాత్రలో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారని దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా 3000 రూపాయలు అత్యధిక పెన్షన్ ని మన రాష్ట్రంలో అందిస్తూ అత్యధిక పెన్షన్లు కూడా మన రాష్ట్రంలోనే అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారికి దక్కిందన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాజాం నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిగా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ తలే రాజేష్ కి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయక?కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలందరూ మద్దతు తెలిపి గతం కంటే అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనలో పింఛను అంటేనే టెన్షన్‌గా ఉండేదన్నారు. నేడు జగన్ ప్రభుత్వంలో అర్హతే ప్రామాణికంగా ఎటువంటి రాజకీయ, కుల, వర్గ, మత, అవినీతికి తావులేకుండా సంక్షేమం ఇంటి తలుపుతట్టి మరీ చేరువచేస్తున్న వైనాన్ని ప్రజలు గమనించాలన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఎన్నికల ముందురూ. 2000 యలు చేశారని,మన ప్రభుత్వం దానిని నాలుగు దఫాలుగా రూ.250 యలు వంతున పెంచి, అవ్వా,తాతలకు, వింతంతువులకు,అంగ వైకల్యం,ఒంటరి మహిళలకు రూ. 3000 యలు గా పెంచిఇస్తున్న ప్రభుత్వంగా వర్ణించారు.మన దేశం లో ఇంత అధిక మొత్తంలో పించిను ఇచ్చిన ప్రభుత్వం, ముఖ్యమంత్రి గా అన్నారు. ప్రతీ నెలఫస్ట్ న ఆదివారం అయినా,శలవు రోజైననూ తలుపు తట్టి పించిన ఇస్తున్న ప్రభుత్వంగా వర్ణించారు. కార్యక్రమంలో భాగంగా పెంచిన పెన్షన్లు, పెంచిన పించినులను ఆయన అందజేశారు. కార్యక్రమంలో ఎం ఎల్ సీ,విప్ పాలవలస విక్రాంత్ మాట్లాడుతూ పేదవాడి అభివృద్ధి ఈ ప్రభుత్వ,ముఖ్య మంత్రిజగన్ మోహన్ రెడ్డి పనిచేస్తున్నారని అన్నారు.ప్రతీ ఒక్కరినీ ఆధుకోవ టమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. పించినులకు అర్హులైన వరుంటే వారికి పించినులు మంజూరు చేస్తామన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని మరల ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్య క్రమంలో రాజాం నియోజక వర్గ వైసీపీ నూతన ఇంచార్జీ తలేరాజేష్ మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలను 100% నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి దే అన్నారు. పెన్షన్ 3000 రూపాయల కు పెంచుతానని ఇచ్చిన హామీని దశలవారీగా నెరవేర్చారన్నారు. రానున్న ఎన్నికల్లో మహిళలు, అవ్వలు, తాతలు ముఖ్యమంత్రిని మరల

అంగన్‌వాడీ లపై అనుచిత వాఖ్యలు చేసిన వాలంటీర్ లంబయ్య పై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - సాలూరు రూరల్: అంగన్‌వాడీ లపై అనుచిత వాఖ్యలు చేసిన కురుకూటి సర్పంచ్ కుమారుడు గ్రామ వాలంటీర్ అయిన వంతల లంబయ్య పై చర్యలు తీసుకోవాలని అంగన్ వాడీలు డిమాండ్ చేశారు. అంగన్ వాడీ వర్కర్లు & హెల్పర్ల సంఘం జిల్లా కార్యదర్శి బలగరాధ,సాలూరు రూరల్ కార్యదర్శి శశికళ ఆధ్వర్యంలో అంగన్వాడీలు గురువారం ఉదయం కురుకూటి గ్రామ సచివాలయం ఎదుట నిరసన తెలియజేశారు.అనంతరం లంబయ్య పై చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శి లక్ష్మణరావు కి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్‌వాడీలను అవమానపరుస్తూ తమ మనోభావాలను దెబ్బతీసే విధంగా లంబయ్య వాఖ్యలు చేయడం సరికాదన్నారు. అంగన్‌వాడీల పై అనుచిత వాఖ్యలు చేసి వాటిని సోషల్‌మీడియా లో లంబయ్య ప్రచారం చేశారన్నారు.తమ హక్కుల సాధన కోసం శాంతియుతంగా పోరాటం చేస్తున్న అంగన్వాడీలను కించపరుస్తూ సోషల్ మీడియాలో పోస్టింగ్ పెట్టడం హేయనీయమన్నారు. లంబయ్య ను వెంటనే విధుల నుండి తొలగించాలని డిమాండ్.అంగన్వాడీలు నిర్వహిస్తున్న సమ్మె శిబిరం దగ్గరకు వచ్చి క్షమాపణ కోరాలన్నారు.ఈ కార్యక్రమం లో కురుకూటి సెక్టార్ లీడర్స్ తిరుపతమ్మ,పుష్ప,కార్యకర్త చంద్రమ్మ,వీరితో పాటు సిపిఎం పార్టీ నాయకులు మర్రి శ్రీను పాల్గొన్నారు.

నేడు గ్రామాలకు విద్యుత్ అంతరాయం : ఈఈ

విశాలాంధ్ర-పూసపాటిరేగ : మండలంలోని చూడమాకరం సబ్ స్టేషన్ నుంచి గోవిందపురం సబ్ స్టేషన్ 33 కెవి లైన్ మరమ్మతుల నిమిత్తం నేడు పలు గ్రామాలకు శుక్రవారం ఉదయం ఎనిమిది గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని ఈఈ సురేష్‌బాబు తెలిపారు. మండలంలో కందివలస, గుంపాం, తాళ్లపేట, గోవిందపురం కొల్లాయివలస , పతివాడ, భరిణికం, రాయుడు పేట, చింతపల్లి ,ఎల్.పి పాలెం, కృష్ణాపురం గ్రామాలకు విద్యుత్ అంతరాయం ఉంటుందని తెలిపారు.

డంపింగ్ యార్డు తరలింపుపై తక్షణం చర్యలు తీసుకోవాలి

కలెక్టర్ ను కోరిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: పురపాలక సంఘం పరిధిలో గల అతి ప్రధానమైన సమస్యలలో ఒకటైన రాయగడ రోడ్ శివారులో గల డంపింగ్ యార్డు మూలంగా స్థానికంగా ఉంటున్న పలు వార్డుల పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంతున్న మూలంగా అక్కడి నుంచి డంపింగ్ యార్డ్ ను వేరే చోటకి తరలించేందుకు స్థానిక ఎమ్మెల్యే అలజంగి జోగారావు అనేక మార్లు జిల్లా ఉన్నత అధికారులు దృష్టికి తీసుకు రావడం జరుగు తున్నప్పటికి స్థానికంగా ఉన్న కొన్ని కారణాల రీత్యా సమస్య పరిష్కారం వాయిదా పడుతూ వస్తున్న నేపథ్యంలో ఈరోజు ఎమ్మెల్యే మరోసారి పట్టణ ప్రజల డంపింగ్ యార్డ్ సమస్యకు సాస్విత పరిష్కారం కొరకు జిల్లా కలెక్టర్ ను పురపాలక సంఘం పాలకపక్ష సభ్యులతో కలిసి ప్రత్యేకంగా సమావేశమై డంపింగ్ యార్డ్ తరలింపు సమస్యను సాధ్యమైనంత వరకు పరిష్కరించాలి అని కోరుతూ అందుకు అందుబాటులో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకోని తప్పక పరిష్కారంచేయాలని, పట్టణ ప్రజల ఆరోగ్య సమస్యలను దృష్టిలో పెట్టుకొని తప్పక సమస్యకు పరిష్కారం చేసేలా అధికారులకు దిశానిర్దేశంచేస్తూ ఆదేశాలు జారీ చేయాలని ఎమ్మెల్యే కోరారు. సమస్యను పరిష్కరించేందుకు సంబంధిత అధికారులతో సమీక్ష చేసి పరిష్కారానికి చర్యలు చేపట్టడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ బోను గౌరీస్వరి మున్సిపల్ కమిషనర్ రామ అప్పలనాయుడు, ఆర్డీఓ హేమలత, ఏఓ, పట్టణ పార్టీ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ, వివిధ వార్డుల కౌన్సిలర్ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.